
కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 22, ఏప్రిల్ 2025 | 16 పేజీలు




## వేములవాడ అభివృద్ధికి ఈ ఏడాది నిధులు తీసుకొస్తా



16లో.. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి

# కొత్తజోన్‌లకు కొత్త చిక్కులు

- "కీ" పోస్ట్ లన్ని ఖాళీలే
- మల్టీజోన్ పేరిట బదిలీలు



కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

**ఖాళీ.. ఖాళీ ఇదే ఇప్పుడు పోలీస్ శాఖలో హాట్ టాపిక్... ఎక్కడికి వెళ్ళిన కీ పోస్ట్ లో ఉండాల్సిన ఉన్నతాధికారులు లేకపోవడంతో వ్యవస్థలోని లోపాలను సరిచేసుకునే అవకాశం పోలీస్ శాఖలో లేకుండా పోయిందనే చెప్పుకోవచ్చు.... రాష్ట్రంలో జిల్లాల విభజన, కొత్త జోన్‌ల ఏర్పాటు పేరిట గత ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలు ఉద్యోగులకు శాపంగా పరిణమించాయి... అప్పటి స్థానిక ఉద్యోగి ఎప్పుడూ స్థానికేతరుడయ్యాడు. అప్పటి స్థానికేతరుడు ఎప్పుడూ స్థానికుడయ్యాడు. జోన్ ల ఏర్పాటుతో పాటు తీసుకొచ్చిన 317 జీవో ఉద్యోగులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. సాధారణ కానిస్టేబుళ్లు మినహా ఎవరి బదిలీ అయిన డిఐజి ఉత్తర్వులు జారి చేయాలి.**

దానిని జిల్లా సిపి,ఎస్పీలు అమలు చేస్తారు.ఇదంతా గతంలో మాట.కొత్త జోన్ల ఏర్పాటుతో సుదీర్ఘ కాలం పనిచేసిన ఉద్యోగులు కుటుంబాలకు దూరం అయ్యారు.ఒక్క పదోన్నతితో కానిస్టేబుల్ ర్యాంక్ సిబ్బందిని సంబంధం లేని పాత ఉమ్మడి జిల్లాలో పనిచేయాల్సి న పరిస్థితి నెలకొంది.ఒకప్పుడు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పనిచేసిన వారు బదిలీ సమయంలో ఇబ్బందులు ఏర్పడితే డిఐజి దగ్గరకు వెళ్లి దరఖాస్తు చేసుకుంటే సర్దుబాటు చేసేవారు. కానీ ఇప్పుడు డిఐజి కార్యాలయం తప్ప కరీంనగర్ లో అధికారి లేదు.పాత కరీంనగర్ జిల్లాలో కరీంనగర్ రేంజ్ డిఐజి కార్యాలయం ఉండేది. కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు కలిసి ఉన్న కార్యాలయంలో అన్ని వ్యవహారాలు నడిపించారు.అయితే అప్పటి నుంచి కొనసాగిన పద్ధతికి స్వస్తిచెప్పి కొత్త జోన్ లు ఏర్పాటు చేయడంతో పాటు కొత్తగా రేంజ్ పరిధి జోన్ లు విస్తరించారు.అయితే కొత్తగా ఏర్పాటు చేసిన పరిధికి అధికారులను నియమించకపోవడంతో ఎక్కడ సిబ్బంది,అధికారుల సమస్యలు పట్టించుకునేవారు లేకుండా పోయారు.

2 లో..

## జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్..
# ఎనిమిది మంది నక్సల్స్ మృతి..



2 లో..

### మృతుల్లో సెంట్రల్ కమిటీ నేత.. ప్రయాగ్ మాంగీ.. కోటి రూపాయల రివార్డు..
### భారీగా ఆయుదాలు స్వాదీనం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మావోయిస్టు పార్టీ, దాని అనుబంధ విప్లవ పార్టీలు ప్రజాసంఘాల మద్దతుతో చర్చలు నెల రోజుల పాటు కాల్పుల విరమణ అన్న రౌండ్ టేబుల్ సమవేశాలు అక్కడక్కడ జరుగుతూనే ఉన్నాయి. అయినప్పటికి అవేమి పట్టనట్లుగా సోమవారం జార్ఖండ్ రాష్ట్రంలోని బోకారా జిల్లాలోని లుగుహిల్స్ దండకారణ్యంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు, కమాండో బెటాలియన్, కోబ్రా బలగాలు అపరేషన్ నిర్వహించగా, మావోయిస్టులు తరాసపడడంతో, ఇరు వర్గాల మధ్య రెండు గంటల పాటు జరిగిన ఎదురుకాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతి చెందినట్లు జార్ఖండ్ పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు.



## మామిడి రైతుల
# నిలువు దోపిడి

- పేరుకే ఓపెన్ మార్కెట్
- వ్యాపారులంతా సిండికేట్
- మార్కెట్ ప్రారంభంలో మామిడికాయల ధర ఎక్కువ
- నేడు కిలో కాయకు రూ.30 నుండి 40 మాత్రమే
- మంచి మామిడికాయకు 10 శాతం కటింగ్
- రాటం ,షూట్ మామిడికాయ రూలు 3నుండి 10 రూపాయలు మాత్రమే

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: ఎండనకా వాననక అరుగాలం కష్ట పడిన మామిడి రైతులు ఈ సంవత్సరం కూడా రోగాలతో మామిడి కాత లేక కొద్దిపాటి మామిడికాయలను మార్కెట్ కు తెస్తే మామిడి వ్యాపారులు సిండికేట్ అయి రైతులను మోసం చేస్తూ నిలువునా దోచుకుంటున్నారు. రైతులు మామిడి కాయను మామిడి మార్కెట్కు అమ్మకాలకు తీసుకువస్తే రాటన్ షూట్, చురా, చిన్న కాయ, పగిలినది అంటూ తీసివేసి వాటికి కిలోకు రూపాయలుమూడు నుండి పది రూపాయల లోపు మాత్రమే రేటు పెడుతున్నారు. మిగతా మంచి మామిడి కాయ క్వింటాలుకు 10 శాతం కట్ చేసి కిలోకు 30 నుండి 40 రూపాయలు తక్కువ రేటుకే కొనుగోలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని కన్నీరు పెడుతున్నారు.



2 లో..

# కొత్తజోన్‌లకు కొత్త చిక్కులు

మొదటి పేజి తరువాయి..

మూడు జిల్లాలు ఒక కమిషనరేట్ గా ఉన్న రాజన్న సిరిసిల్ల జోన్ కు డిఐజి లేక రెండేళ్లు గడిచింది. డీఐజీ స్థాయి అధికారి లేకపోవడం ఐజీ పోస్ట్ ఉన్న అధికారులను నియమించకపోవడం గత ప్రభుత్వపు నిరక్ష్యమే..అయితే మల్టీ జోన్ ఏర్పాటు చేసి వాటి పరిదిలో కొత్త జోన్ లను ఉంచడం మరింత పరిపాలన పరమైన ఇబ్బందులకు కారణమైంది.

**అధికారి లేడు....అడిగేవారు లేరు:**

మొన్నటికి మొన్న హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి పొందిన వారిని రాజన్న జోన్ పరిధిలోని కామారెడ్డి,మెదక్,సిద్దిపేట జిల్లాలకు బదిలీ చేశారు.కొత్త కానిస్టేబుల్ నియామకాలు పూర్తి అయి విధుల్లో చేరే సమయంలో గతంలో జిల్లాలో పనిచేసి బదిలీ అయిన వారికి స్థానికంగా ఉండే వెసులుబాటు కల్పించిన అధికారులు కొత్తవారు రాగానే పంపించారు.తాజాగా పదోన్నతి పొందినవారిని కూడా పాత మెదక్ జిల్లాకు కేటాయించారు.25 నుండి 30 ఏళ్లు సర్వీస్ చేసిన కానిస్టేబుళ్లు ఇప్పుడు కుటుంబాలను వదిలి వెళ్లేందుకు సుముఖంగా లేరు.వీటికి అధికారులు కూడా సిబ్బందికి అండగా నిలిచేందుకు సిద్ధంగా లేకపోవడం తో పదోన్నతి వదులుకోలేక విధినిర్వహణకు సిద్ధమయి వెళ్ళారు.పోలీస్ అధికారుల సంఘం సిబ్బంది పక్షాన నిలిచినా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదు.

**మల్టిజోన్ ఐజి పేరిట ఆర్డర్లు:**

ఇక హెడ్ కానిస్టేబుల్ బదిలీలు మొదలుకొని ప్రతి ఆర్డర్ మల్టిజోన్ ఐజి పేరిట వస్తున్నాయి.స్థానికతను పక్కన పెట్టీ అధికారులకు ఐజీలు పోస్టింగ్ లు ఇస్తున్నారు..ఇన్స్పెక్టర్ స్థాయి పోస్టులు మల్టిజోన్ కిందకు వస్తాయని ముందే చెప్పిన, దాని ప్రకారం అధికారులకు పోస్టింగ్ లు రాష్ట్రమంతటా ఎక్కడైనా ఇవ్వచ్చు.అయితే పనితీరు ప్రామాణికత అనే విషయాన్ని మరిచి పెట్టుబడి పెట్టిన వారికి మాత్రమే జోన్ పరిధి జిల్లాలు దాటి పోస్టింగ్ లు ఇస్తున్నారు.

పోలీస్ శాఖలో అధికారులు ఎవరైనా ఇబ్బందికి గురిచేస్తూ ఉంటే ప్రజలు న్యాయం కోసం గతంలో డిఐజీ కార్యాలయానికి వెళ్లి చెప్పుకొనే అవకాశం ఉండేది..కానీ నేడు ఆ పరిస్థితులు కనుచూపు మేరల్లో కూడా కనిపించడం లేదు.పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు,సిబ్బంది కూడా ఉన్నతాధికారులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. గత ప్రభుత్వం చేసిన తప్పులకు సవరించేందుకు ప్రస్తుత ప్రభుత్వం అడుగులు వేయడం లేదనే విమర్శలు లేకపోలేదు..అయితే ప్రజా పాలన ప్రభుత్వం ఈ విషయంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి అటూ పోలీస్ శాఖలో ఉన్న ఉద్యోగులకు,ఇటూ న్యాయం కోసం వెళ్ళే ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తారో లేదు చూడాలి.....

# జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. ఎనిమిది మంది నక్సల్స్ మృతి..

మొదటి పేజి తరువాయి..

మృతి చెందిన వారిలో మావోయిస్టు కేంద్ర కమిటీ కీలక నేత ప్రయాగ్ మాంగీ అలియాస్ వివేక్‌తో పాటు కుచనా, మాంగీ, కరణ్, లేతరలు హతమైనట్లు పోలీసులు వెల్లడించారు. కేంద్ర కమిటీ నేత వివేక్‌పై ఇప్పటికే కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ ఇప్పటికే ప్రకటించింది. ఎన్‌కౌంటర్‌లో మిగతా వారిలో అరవింద్, రాం మాంగీ అనే ఇద్దరు మావోయిస్టులపై 10లక్షల రూపాయల చొప్పున రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. సంఘటన స్థలంలో ఒక ఎకె 47, ఇన్సాస్ రైఫిల్స్, ఒక ఎస్ఎల్ఆర్, 8కంట్రీమేడ్ తుపాకులు, ఒక పిస్టోల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అపరేషన్ కగార్‌లో భాగంగా నక్సల్స్ ఎరివేతలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలుస్తుంది. మృతి చెందిన కేంద్ర కమిటీ నేత ప్రయోగ్ మాంగీ కరుడుగట్టిన నక్సలైట్ అని, ఆయన చెపట్టే ప్రతి పనిలో స్కెచ్ వేస్తే.. గురి తప్పదని, ఇప్పటికే అనేక మార్లు జరిగిన ఎన్‌కౌంటర్‌లో మాంగీ తప్పించుకుని పోయాడని, దక్షిణ భారతంలో మావోయిస్టు పార్టీని ఎకతాటిపై నడిపిస్తున్న మాంగీ జాతీయ భద్రత సంస్థకు కంటిలో నలుసుగా మారినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు. బొకరో జిల్లా లుగుహిల్స్ దండకారణ్యంలో వివేక్ ఉన్నట్లు పోలీసులకు మార్చి నెలలోనే సమాచారం అందినట్లు విశ్వసీనయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ బొకరో ఎన్‌కౌంటర్ మావోయిస్టు పార్టీకి పెద్ద ఎదురుదెబ్బని పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి.

**అమిత్‌షాతో.. చత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ బేటి..**

మావోయిస్టు పార్టీ, దాని అనుబంధ సంస్థలు, ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలు కాల్పులు విరమణ చేసి, చర్చలు దారులు వెతుకుతున్న ఈ తరుణంలో సోమవారం దేశ రాజదాని న్యూఢిల్లీలో నార్త్ బ్లాక్‌లో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాతో బేటి కావడం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలపై వారి కదలికలు తగుమొఖం పట్టిన సంఘటనలపై ముఖ్యమంత్రి విష్ణుదేవ్ అమిత్‌షాకు వివరించినట్లు తెలుస్తుంది. 2025 జనవరి నుండి చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో పలు చోట్ల జరిగిన ఎన్‌కౌంటర్‌లో 150 మందికిపైగా మావోయిస్టులు హతమైనట్లు 2026 మార్చి 30కల్ల నక్సలిజాన్ని అంతమొందిచిందేకు కేంద్ర ప్రభుత్వం అపరేషన్ కగార్‌లో భాగంగా చత్తీస్‌ఘఢ్ దండకారణ్యాలలో మారోమారు అడవిలోని చెట్లను, పుట్లను జల్లెడ పట్టనున్నట్లు తెలిసింది.

# వేములవాడ అభివృద్ధికి ఈ ఏడాది నిధులు తీసుకొస్తా

**కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం మొండి పట్టుదలతో పని చేస్తున్న**

**సైనిక్ స్కూల్ ఏర్పాటు యత్నిస్తున్నా - కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి**

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ ఆలయ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఈ ఏడాది ఖచ్చితంగా కేంద్రం నుంచి నిధులు తీసుకొని అభివృద్ధి చేస్తానని, ఈ విషయంలో మొండి పట్టుదలతో ఉన్నానని, అంతేగాకుండా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలో ప్రతి గ్రామానికి రూ.5లక్షల చొప్పున ఉపాధి హామీలిచ్చామని, సిఎస్ఆర్ ఫండ్స్ కింద వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసిన కొందరు కావాలని తాను నయా పైసా కూడా తేలేదని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. వాటిని జనం నమ్మే పరిస్థితి లేదని, జిల్లాకు నవోదయ స్కూల్ మంజూరు చేయించిన, సైనిక్ స్కూల్ ఏర్పాటు కోసం కృసి చేస్తున్నాని, ఏ ఉద్యమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేయకపోయిన కాంగ్రెస్‌కు అధికారం లభించడంతో ప్రజలను పట్టించుకోవడం లేదని, గత 17 నెలలుగా కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకపోవడంతో ప్రజల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ, చెన్నమనేని వికాస్ రావు, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, సీనియర్ న్యాయకులు రేగుల మల్లికార్జున్, దళిత మోర్చ నాయకులు, కార్యకర్తలున్నారు.

# మామిడి రైతుల నిలువు దోపిడి

మొదటి పేజి తరువాయి..

గత ఐదు సంవత్సరాల నుండి మామిడి రైతులు నష్టలలో కొట్టి మిట్టు ఆడుతూ పెట్టిన పెట్టుబడు లు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం మొదటి నుండి మంగు నల్ల మచ్చలు పూత రాకపోవడం తదితర కారణాలతో మామిడి కాత గత సంవత్సరం కంటే కొద్దిగా ఖాతా ఎక్కువగా వచ్చింది. . దీంతో మార్కెట్లో వ్యాపారులు సిండి కేటు అయి రేటు ఎక్కువగా పెట్టక పోవడం తో మామిడి తోటలలో దూకి దున్నడం మందులు పిచికారి ఎరువులు పోయడం తదితర పెట్టిన పెట్టుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో జగిత్యాల కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి ఐదు మున్సిపల్ తో పాటు 20 మండలాలు ఉన్నాయి. జిల్లాలో మామిడి తోటలు ప్రతి గ్రామాలలో ఉండగా మొత్తం జిల్లాలో 37వేల ఎకరాలలో మామిడి తోటలు ఉన్నాయి. జాతీయ మార్కెట్లో జగిత్యాల జిల్లాలో పండించే మామిడి చోటు దక్కింది. కొన్నేళ్లుగా దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలోని వివిధ మార్కెట్లలో జగిత్యాల ప్రాంతానికి చెందిన మామిడి పండ్లకు మంచి గిరాకీ ఉండేది. ఉత్తర ప్రదేశ్, హర్యాన, చండీఘర్, రాజస్థాన్, ఢిల్లీ, ఆగ్రా, బంగ్లాదేశ్, కాశ్మీర్, మధ్యప్రదేశ్ తో పాటు, దక్షిణాదిలో ఉన్న కేరళల తదితర రాష్ట్రలలో జగిత్యాల మామిడికి మంచి గిరాకి ఉండడంతో లారీలలో, రైల్లలో రవాణ కాగా సుమారు ఏటా వందల కోట్ల రూపాయల వ్యాపారంతో ఉత్తర తెలంగాణాలోనే అత్యంత కీలకమైన మామిడి మార్కెట్గా జగిత్యాల మామిడి మార్కెట్గా మంచి పేరు ఉంది.

**ఏటా వందల కోట్ల వ్యాపారం ....**

జగిత్యాల మామిడి మార్కెట్ సీజన్లో ఏటా వందల కోట్ల రూపాయల వ్యాపారం సాగుతుండేది. ఏప్రిల్ మధ్య వారం నుండి జూన్ చివరి వారం వరకు కొనసాగే సీజన్లో నిత్యం జగిత్యాల మార్కెట్ నుండి పెద్ద సంఖ్యలో మామిడి కొనుగోలు జరుగుతాయి. కొనుగోలు చేసిన మామిడిని దేశంలోని వివిధ ప్రధాన నగరాలకు రవాణ చేస్తున్నారు. గతంతో జగిత్యాల మార్కెట్ నుండి వంద ల కోట్ల రూపాయల వ్యాపారం సాగినట్లు మార్కెట్ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రతి సీజన్లో వందల లారీల మామిడి రవాణ అవుతున్నది.

**ఇతర జిల్లాల నుండి జగిత్యాల మార్కెట్కు మామిడి కాయ......**

జగిత్యాల జిల్లా నుండి కాకుండా. ఆదిలాబాద్, చెన్నూర్, నిర్మల్, మంచిర్యాల, లక్షెట్పేట, హుస్నాబాద్, పెద్దపల్లి తదితర ప్రాంతల నుండి రైతులు జగిత్యాల మామిడి మార్కెట్లో మామిడికాయల విక్రయాలు జరుపు తుంటారు. జిల్లాలో 37 వేల ఎకరాల్లో మామిడి తోటలు సాగులో ఉండగా, జగిత్యాల డివిజన్లోనే ఎక్కువ శాతం తోటలు ఉండటం గమనార్హం. దీంతో జగిత్యాల ప్రాంతం మామిడి పంటకు జిల్లాలోనే పేరుగాంచింది.

**వ్యాపారుల సిండికేట్తో రైతులకు తీవ్ర నష్టం....**

జగిత్యాల మామిడి మార్కెట్లో సీజన్ ప్రారంభం అయిన నాటి నుండి మామిడి కాయలు చిన్నగా మచ్చలు ఉండడంతో కాయకు రేటు పెట్టడం లేదు. అంతే కాకుండా వ్యాపారులు సిండి కేట్ కావడం రైతులు తెచ్చిన మామిడి కాయలకు రేటు పెట్టక పోవడం జరుగుతుంది. మొదట రైతు మార్కెట్కు వచ్చి కొన్ని కాయలు వ్యాపారులకు చూపెట్టి వీటికి ఎంత రేటు పెడుతవు అని అడిగి రేటు మాట్లాడుకోని పోయి మామిడి కాయలు తెచ్చినంక మొదట అనుకున్న రేటు వ్యాపారి పెట్టడం లేదు. దీంతో అరైతు మామిడి కాయలను ఏమి చేయాలో తెలియక వ్యాపారులకు ఇచ్చిపోతున్నారు.

**ధర నిర్ణయంలో వ్యాపారులదే హవా...**

మామిడి కాయ ధర నిర్ణయంలో వ్యాపారులే కీలక పాత్ర పోషిస్తున్నారు. రైతులు, తోటల గుత్తదారులు కొన్ని కాయలు తీసుకొని మార్కెట్లోని వ్యాపారులను సంప్రదిస్తున్నారు. కాయలను పరిశీలించిన తదుపరి వ్యాపారులు ధర నిర్ణయం చేస్తున్నారు. ధర నిర్ణయం తదుపరి రైతులు, గుత్తదారులు కాయలను తెంపుకొని వ్యాపారుల వద్దకు తీసుకొని వస్తుండగా, కాయ

చిన్నగా ఉందని, పగిలినదని, తేమ ఉందని చెబుతూ కాయను ఎరివేసి కిలోకి మూడు నుండి పది రూపాయలు పెడుతున్నారు. మిగతా మంచిగున్న మామిడికాయకు కిలోకు 30 నుండి 40 రూపాయలు రేటు పెట్టి అందులో 10!! కట్ చేస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

**మొదట దర ఎక్కువగా.. ..**

మొదట మామిడికాయ కిలోకు 120 నుండి 130 వరకు దర పలికింది. జగిత్యాల మార్కెట్లో బెంగనపల్లి చిన్న రసాలు పెద్ద రసాలు దసేరి, హిమాయత్ , తాతాపురి తదితర మామిడి కాయలు అమ్ముతుంటారు.. ఓపెన్ మార్కెట్ చేశారు: మామిడి మార్కెట్నే కాయ కొనుగోలు ఓపెన్ మార్కెట్ చేశారు కాని అనుకున్నంత రైతులకు కాయను మూడు రకాలు గా తీసి వేయడం తో లాబాలు రావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. తరుగు పేరుతో చాల నష్ట పోతున్నామని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల మ్యాంగో మార్కెట్ లో 86 మంది కమిషన్ ఏజెంట్లు ఉండగా, ఇప్పటివరకు 20 మంది మాత్రమే షాపులు ఓపెన్ చేశారు. బుచ్చయ్యదారులు సుమారు 20 మంది ఉండగా హోల్సేల్ వ్యాపారులు 8 నుండి పదిమంది ఉన్నారు.. మామిడికాయల కొనుగోలుకై ఢిల్లీ నాగపూర్, మహారాష్ట్ర హైదరాబాద్ గడ్డి అన్నారం తదితర ప్రాంతాల నుండి పాపాలు జగిత్యాల కు చేరుకున్నారు. ప్రతిరోజు 10 నుండి 20 లారీల పైననే మామిడికాయ ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. 300 మంది కూలీలు బీహార్ మహారాష్ట్ర సతీష్ గడ్ కర్ణాటక తదితర రాష్ట్రాల నుండి వచ్చినారు వారికి ఎలాంటి వసతులు కల్పించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మామిడి మార్కెట్ కు మామిడికాయ తెచ్చిన రైతుల వద్ద నుండి మొదట చిన్న కాయ మచ్చలు ఉన్నది కలిగినది తీసివేసి ఒక చాలా తక్కువ రేటు పెట్టడం, మిగతా మామిడికాయకు 30 రూపాయల నుండి 40 రూపాయలు పెట్టడం అందులో 10 శాతం ఖర్చు చేయడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఓపెన్ మార్కెట్లను చెప్పుకుంటూ వ్యాపారులు సిండికేట్ కావడంతో రైతులు ఇంకో షాప్కి వెళ్లి విక్రయాలు చేద్దామంటే అక్కడ కూడా అదే రేటు పెట్టడంతో రైతులు దిక్కు లేక తక్కువ రేటుకు అమ్ముకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామిడికాయ కొనుగోలు చేసిన వ్యాపారి తక్కువ పార్టీ ఇవ్వకపోవడం హమాలి అయితర ఖర్చులు అంటూ నాలుగు శాతం కట్ చేయాల్సింది పోయి ఆరు నుండి 10 శాతం కట్ చేయడంతో మామిడి రైతులను నిలువున దోచుకున్నట్లు రైతులు కంటతడి పెడుతున్నారు.

**మార్కెట్ ఫీజ్ హుష్ కాకీ ?**

కాగా కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించబడుతున్నా మార్కెట్కు మాత్రం అనుకున్న స్థాయిలో రుసుము రావడం లేదు వంద కోట్ల కోమామిడి కాయలు వ్యాపారులు క్రయ విక్రయాలు జరుతున్నారు. విక్రయంపై సుంకం మార్కెట్కు చెల్లించాల్సి ఉంటుంది. అయితే మార్కెటింగ్ శాఖ నిబంధనల ప్రకారం నరుకు కొనునగోలు వ్యాపారుల నుండి సుంకం వసూలు సరిగా అవుతున్న దాఖలాలు లేవు. గతం లో కూడ దాదాపు కోట్ల రూపాయల వ్యాపారం సాగిన మార్కెట్కు వచ్చిన ఆదాయం అతితక్కువగా ఉండటం గమనార్హం. ఈ లెక్కల ప్రకారం గమనిస్తే మార్కెట్ ఫీజు హుష్ కాకీ అవుతోందన్న ధని పలువురు ఆరోపిస్తున్నారు

**మార్కెట్లో సమస్యలు, అసౌకర్యాలు ....**

వందల కోట్లు కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించబడుతున్న జగిత్యాల మామిడి మార్కెట్లో సమస్యలు తిష్టవేశాయని చెప్పక తప్పదు. దేశంలోని వివిధ ప్రాంతాలకు నరుకు వెలుతున్నా ఇక్కడ మాత్రం రైతులు, వ్యాపారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పలు రాష్ట్రాల నుండి కార్మికులు వారి పిల్లలు వస్తుంటారు.వారికి ఎలాంటి సౌకర్యాలు లేక పోవడం గమనార్హం. మంచినీటి సౌకర్యాలు మౌళిక వసతులు లేకపోవడ షేడ్లు లేకపోవడంతో దూర ప్రాంతాలనుండి వచ్చిన కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా రైతులకు తాగునీరు, సేదా తీసుకోవడానికి లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మామిడి మార్కెట్లో సౌకర్యాలు నెలకొల్పి, వ్యాపారులు రైతుల వద్దనుండి రాటన్, చూట్, చిన్న కాయలు, కటింగ్ పేరుతో రైతులను నష్టపరుచకుండా చుడాలని , 10 శాతం కటింగ్ హమాలి ఆరు శాతం పైనే కటింగ్ చేయడం ఆపివేసి అలాగే మామిడి రైతులు తీవ్రంగా నష్టపోకుండా చూడాలని కామామిడి రైతులు కోరుతున్నారు.

**ఓపెన్ మార్కెట్ పేరుకే వ్యాపారులు అంతా సిండికేట్..**

**పెట్టిన పెట్టుబడి రావడం లేదు.. నేరెళ్ల భూమారెడ్డి**

**రైతు ఐక్యవేదిక కన్వీనర్ జగిత్యాల జిల్లా..**

జిల్లాలో ఈ సంవత్సరం మామిడి కాయ మంగు,మచ్చ అనే రోగం రావడంతో పూత ఎక్కువ వచ్చిన రాలిపోవడం జరిగింది అనేక మార్లు మందులు పిచికారి చేయడంతో కొంత మామిడి పూత నిలిచింది అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కొంత మామిడికాయ దిగుబడి వచ్చిన పెట్టుబడి ఎక్కువ కావడం కూలీ దుక్కి దున్నడం మందులు పిచికారి చేయడం పెట్టుబడి ఎక్కువ కావడంతో పాటు ఎక్కువగా దిగుబడి వస్తాది అనుకుంటే తక్కువగా రావడం జరిగింది అన్నారు. మామిడికాయలు మార్కెట్కు అమ్మకానికి తెస్తే రేటు ఎక్కువగా లేకపోవడం చేత పది శాతం కటింగ్ చిన్న కాయ పగిలిన కాయ కు కిలోకు పది రూపాయల పెట్టడం అమాలి ఖర్చులు 10 శాతం వరకు కట్ చేయడం తో తీవ్రంగా నష్టపోతున్నామన్నారు. వస్తువులు తయారుచేస్తే ధరవాళ్లే నిర్ణయిస్తారని రైతులు పంట పండిస్తే ధర నిర్ణయించే హక్కు లేదని , రైతుల పంటను దళారులే ఎక్కువ లాభాలు పొందుతున్నారని పండించిన రైతు తీవ్రంగా నష్టపోవడం సరి కాదన్నారు. మామిడి మార్కెట్లో పూర్తిస్థాయిలో ఓపెన్ మార్కెట్ చేసి రైతులను మోసం చేయకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు

**రైతులు మోసపోవద్దు సమస్య ఉంటే వ్యవసాయం మార్కెట్కు వచ్చి ఫిర్యాదు చేయాలి.. టి రాజశేఖర్**

**కార్యదర్శి వ్యవసాయ మార్కెట్ జగిత్యాల..**

మామిడి రైతులు మామిడికాయలను అమ్మడానికి మ్యాంగో మార్కెట్ కు వచ్చినప్పుడు దళారుల కమ్మి మోసపోవద్దని లైసెన్స్ ఉన్న వ్యాపారులకే మామిడికాయలు అమ్మాలని తక్ పట్టి పొందాలని, రాటం, సూటు ఐదు శాతం కంటే ఎక్కువగా కట్ చేస్తే ,హమాలి 4 శాతం కంటే ఎక్కువగా కట్ చేస్తే వెంటనే మాకు ఫిర్యాదు చేస్తే సంబంధించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# సైబర్ నేరాలకు పాల్పడుతున్న ప్రధాన నిందితుడు అరెస్ట్

**గతంలో మురళికి సహకరించిన నలుగురు నిందితులు అరెస్ట్... రిమాండ్ కి తరలింపు**
**జిల్లా పోలీస్ కార్యాలయంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ బి గితే మహేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బిగితే మహేష్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆన్లైన్ సైబర్ నేరాల ప్రధాన నిందితుడు అరెస్టు వివరాలను జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ ఏ 1 దాసరి మురళి (45), భివండి, మహారాష్ట్ర.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విలాసవంతమైన జీవితాలకు అలవాటు పడి ఎలాగైనా సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని భివండికి చెందిన దాసరి మురళి, విలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ అనే వ్యక్తులతో కలసి ఒక ముఠాగా ఏర్పడి ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు.మహారాష్ట్ర భివండి కి చెందిన దాసరి మురళి అనే వ్యక్తి భివండిలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడిపించుకుంటు వచ్చిన డబ్బుతో జీవనం కొనసాగించారు. విలాస వంతమైన జీవితాల కోసం మురళి అనే ఆన్లైన్ సెంటర్ లను లక్ష్యంగా చేసుకొని మొదటగా ఆన్లైన్ సెంటర్ వ్యక్తులకు కాల్ చేసి తనని తను ఒక ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తిగా పరిచయం చేసుకుని నాకు రోజు వారిగా నాకు ఆన్లైన్ లావాదేవీలు ఎక్కువగా ఉంటాయి నేను మా వారితో నగదు డబ్బులు పంపిస్తాను నాకు ఆన్లైన్ ట్రాన్స్ఫర్ చేయాలని నమ్మించి స్నేహితుల ఖాతాలోకి వెళ్లేలా ప్రణాళిక చేసుకొని వారి అకౌంట్ లోకి వచ్చిన నగదును ఐదుగురు పంచుకుంటూ మోసాలకు పాల్పడటం జరుగు తుంది అన్నారు . రాజన్న సిరిసిల్ల జిల్లా వేముల వాడ పట్టణ పరిధిలోని అగ్రహారంలో గల ఒక ఆన్లైన్ సెంటర్ ను మరియు సిరిసిల్లలో గల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను లక్ష్యంగా చేసుకొని దాసరి మురళి అనే నిందుతుడు వారిని మోసం చేయగా అట్టి యజమానులు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా వేములవాడ పట్టణ పోలీస్ వారు కేసు నమోదు చేసి స్పెషల్ టీం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టగా సాంకేతికత ఆధారంగా నాలుగురు వ్యక్తులువిలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జింతేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ అరెస్ట్ చేసి రిమాండ్ చేయడం జరిగిందని,పరారీలో ఉన్న దాసరి మురళి అనే వ్యక్తి కోసం వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఎస్.ఐ రమేష్ సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్,కానిస్టేబుళ్లు ఇమ్రాన్, షమీ ఆధ్వర్యంలో స్పెషల్ టీం ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా కోరుట్ల వద్ద అరెస్ట్ చేయడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు . మురళిపై దేశవ్యాప్తంగా వ్యాప్తంగా ఎన్.సి.ఆర్.పి లో నమోదు అయిన 38 పిటిషన్లలో సుమారుగా 45,00,000/ లక్షల మోసాలు చేశారని తెలిపారు.ఈ సమావేశంలో వేములవాడ టౌన్ ఎస్.ఐ రమేష్,సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్, కానిస్టేబుళ్లు ఇమ్రాన్,షమీ పాల్గొన్నారు.

# అదనపు కట్నం కోసం వేధించిన వారిపై కేసు నమోదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

అదనపు కట్నం కోసం వేధించిన వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ వరంగంటి రవి తెలిపారు. వివరాల ప్రకారం.... జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లికి చెందిన గొట్టెముక్కుల శ్రావణి (27)కి 21.8.2022 రోజున హైదరాబాద్ కి చెందిన గొట్టెముక్కుల అశ్విన్ కుమార్ (30) అతనితో పెద్దల కుదిర్చిన వివాహం జరిగిందని, వివాహ సమయంలో ఐదు లక్షల 50 వేలు, ఆరు తులాల బంగారం, ఇతర పెట్టిపోతలు కట్నంగా ఇచ్చారని, తన భర్త పెళ్లి అయిన రెండు రోజులకే తనని వదిలి దుబాయ్ కి వెళ్లి పోయాడని, అప్పటి నుంచి తన అత్తమామలు అయిన గొట్టెముక్కల నిర్మల, మామ అయిన గొట్టెముక్కల బాలాజీ, ఆడపడుచు అయినా గొట్టెముక్కల రాజేశ్వరి అనువారు తనని మానసికంగా, శారీరకంగా వేధిస్తూ నువ్వు మా సేవకురాలివి అంటూ ఆమని నానా మాటలు అంటూ అదనపు కట్నం రూ. 3,70,000 తేవాలని హింసించేవారని, ఇదే విషయం తన భర్తకి చెప్పగా తన భర్త కూడా నిన్ను కేవలం మా ఇంట్లో ఇంటి పనులు చేయడానికి మాత్రమే చేసుకున్నానని, అతను కూడా తనని మానసికంగా వేధిస్తున్నాడని, అదనపు కట్నం తేవాలని శారీరకంగా, మానసికంగా హింసించిన తన భర్త అశ్విని కుమార్, తన అత్త గొట్టెముక్కల నిర్మల, మామ గొట్టెముక్కల బాలాజీ, తన ఆడపడుచు గొట్టెముక్కల రాజేశ్వరి లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ వరంగంటి రవి తెలిపారు.

## ఆటోను ఢీకొట్టిన బైక్

**- ఆటో డ్రైవర్ మృతి**

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలంలోని ఐలాబాద్ - చల్లూరు గ్రామాల మధ్య సోమవారం ఆటోను బైక్ ఢీకొట్టిన సంఘటనలో ఆటో డ్రైవర్ కర్నాల నాగరాజు (46) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం.... కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కట్టా రాంపూర్ కు చెందిన కర్నాల నాగరాజు వీణవంక నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఏపి 15 టిసి 5802 నెంబర్ గల ఆటోను వీణవంక వైపు వస్తున్న ఏపి 29 బిఎల్ 0382 నంబర్ గల బైక్ ను నడుపుతున్న మ్రి రమేష్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి ఆటోను ఢీకొట్టగా ఆటో డ్రైవర్ కర్నాల నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా బైక్ నడిపిన వ్యక్తితో వెనుక కూర్చొన్న మ్రి మల్లేష్ లకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుని భార్య దేవలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## కొండగట్టులో గుర్తుతెలియని మహిళ మృతి

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండలం కొండగట్టు గుట్ట కింద జలబుగ్గ ప్రాంతంలో గల ఓ ఓపెన్ స్లాబ్ లో బిక్షాటన చేసుకునే గుర్తుతెలియని మహిళ (55) మృతి చెందింది, సోమవారం ఉదయం ముత్యంపేట గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది పనులు నిర్వహిస్తున్న క్రమంలో స్లాబ్ లో మహిళ మృత దేహం కనిపించగా వెంటనే వారు పంచాయతీ కారోబార్ రాజేశ్వరరావు తెలపడంతో, కరోబార్ తెలిపిన వివరాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు,

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునికి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతి

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణిలో జీవో నంబర్ 33 అమలు, ఎస్సీ రిజర్వేషన్లలో 9శాతం ఉద్యోగులకు తగిన ప్రాధాన్యత కొరకు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్కు సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్ సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల పోరాట ఫలితంగా ప్రధాని మాదిగలది న్యాయమైన సామాజిక అంశంగా భావించి, వర్గీకరణకు మద్దతు పలికారన్నారు. దానికి జీవో నెంబర్ 33గా మాదిగ ఉద్యోగులకు పరిశ్రమలలో కారణాలలో బొగ్గు గనులలో వివిధ ప్రభుత్వ కర్మాగారాలలో 9శాతం రిజర్వేషన్లలో మాదిగ ఉద్యోగుల ఉప కులాలకు అమలుపరచుటకు ఆదేశాలు జారీ చేసిందని, సింగరేణి కాలరీస్ కంపెనీలో కూడా మాదిగ కులస్తుల 9శాతం రిజర్వేషన్ అమలు పరిచేటప్పుడు పరిశీలన నిమిత్తము (కెలెజనింగ్ అధికారులను కూడా నియమించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి అన్ని ఉద్యోగాల నియమా నియమకాలలో ఎస్సీ 9శాతం జీవో నంబరు 33 ఆధారంగా అమలు పరచేందుకు అలాగే ఎస్సీ 9శాతం ఉద్యోగులకు వారి కార్యక్రమాల సంక్షేమ విధానాల కొరకు సింగరేణి అన్ని ఏరియాలలో అసోసియేషన్ కార్యాలయాలు ఏర్పాటుకు సింగరేణి (కచెర్మన్ అండ్ (కడెరెక్టర్కు ఆదేశాలు జారీ చేయాలని, మిగతా తమ మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 365 /22 కు తగిన గుర్తింపు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి మోహన్, శ్రవణ్ కుమార్, అడకపురం చంద్రమోళి, లక్షి ్మరాజం, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తి రిమాండ్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని పొత్తూరు బిక్క వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆకుల తిరుపతి ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. రాత్రిపూట సిబ్బందితో గస్తీ తిరుగుతుండగా మార్చి 31న తెల్లవారు జామున పొత్తూరు బిక్క వాగులో తన ట్రాక్టర్ లో ఇసుక నింపుతుండగా రెవెన్యూ అధికారులను చూసి ట్రాలీని వదిలేసి ట్రాక్టర్ ఇంజన్ తీసుకొని పారిపోయినట్లు పేర్కొన్నారు. డిప్యూటీ తాసిల్దార్ ఫిర్యాదు మేరకు తిరుపతిపై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామన్నారు. తప్పించుకొని తిరుగుతుండగా సోమవారం ఆకుల తిరుపతిని పట్టుకుని అతని నుండి ట్రాక్టర్ ఇంజన్ ను స్వాదీనము చేశామన్నారు.ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కేసు నమోదు చేస్తామని ఎస్ ఐ హెచ్చరించారు.

## చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి

ముస్తాబాద్, ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ రషీద్ 45 సం భార్య కూతురు కుమారుడు కలరు ఆదివారం అర్ధరాత్రి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో గల్లంతై ఉదయం నుండి గజ ఈత గల సహాయక చర్యలు చేపట్టడంతో మధ్యాహ్నం చెరువులో రషీద్ మృతదేహం లభించగా కుటుంబ సభ్యులు బోరుణ విలపించారు.ఘటన చూసి గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు. సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని సిరిసిల్ల జిల్లా ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## సౌదీలో కొత్తపేట వాసి మృతి,?

**తన భర్త మృదేహాన్ని స్వగ్రామానికి తెప్పించాలని బార్య వినతి**

ఎండపల్లి-ప్రభాతవార్త:



ఉపాధి కోసం సౌదీ వెళ్లిన ఎండపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తి సౌదీలో మృతి చెందాడనే సమాచారంతో కుటుంబసభ్యులు విషాదంలో ముని గారు.స్థానికులు కుటుంబ సభ్యుల సమాచారం మేరకు .మండలంలోని కొత్త పేటకు చెందిన బూట్ల రాజేందర్ ఉపాధి నిమిత్తం సౌదీ వెళ్లారు.అక్కడే పనులు నిమిత్తం వెళుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదం జరిగి మృతి చెందారని తన సన్నిహితుల ద్వారా సమాచారం,కాగా మృతునికి బార్య రజిత ఇద్దరు పిల్లలు అందులో ఒకరు కుమారుడు ఒకరు కుమార్తె కలిగి ఉన్నారు, ఇండియాకు తిరిగి రావడానికి ఏర్పాట్లు చేసుకుంటున్న తరుణంలోనే రాజేందర్ ను మృత్యువు కబళించింది.

**అధికారులు చొరవ చూపాలి**

రెక్కాడితే గానీ డొక్కాడని రాజేందర్ కుటుంబ పరిస్థితి, ఉపాధి నిమిత్తం సౌదీ వెళ్లిన రాజేందర్ మృతదేహం స్వదేశానికి, స్వగ్రామానికి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల,ప్రజా ప్రతినిధులు ,ఇండియా ఎంబసీ అధికారులు, మృతదేహం తెప్పించడానకి తగు చర్యలు తీసుకోవాలని,వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబసభ్యులు,గ్రామస్థులు కోరుతున్నారు

## పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

చందుర్తి ఏప్రిల్ 21 ప్రభాతవార్త:

పోలీసుల విధులకు ఆటకం కలిగించిన చందుర్తి మండలం జోగాపూర్ అనుబంధ గ్రామం గుడిపేట కు చెందిన అమరబండ ప్రసాద్ ను సోమవారం అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు చందుర్తి ఎస్సై అంజయ్య తెలిపారు, ఎస్సై అంజయ్య కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... ఆదివారం సాయంత్రం మర్రిగడ్డ ఎన్గల్ గ్రామాల మధ్య పెట్రోలింగ్ నిర్వహిస్తున్న బ్లూ కోల్టు సిబ్బంది ప్రమోద్, కుమార్ లు రోడ్డుపైన బహిరంగ ప్రాంతంలో మద్యం సేవిస్తున్న వారిని విచారిస్తుండగా ఇదే రహదారిపై వెళ్తున్న గుడి పేటకు చెందిన అమర బండ ప్రసాద్ అనవసరంగా జోక్యం చేసుకొని ప్రమోద్ అనే కానిస్టేబుల్ ను నెట్టివేసి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ట్యాబు ను ధ్వంసం చేయగా విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది పై దాడికి యత్నించిన సంఘటనలో ప్రసాద్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా వేములవాడ మెజిస్ట్రేట్ ప్రసాద్ కు 14 రోజులు రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై అంజయ్య తెలిపారు. ప్రసాద్ పై గతంలో ఎస్సీ ఎస్టీ, హత్యాయత్నం, భూ వివాదానికి సంబంధించి మూడు కేసులు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

కోరుట్ల వార్త

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

భీమారం, ప్రభాతవార్త ..

భీమారం మండల కేంద్రంలో సొసైటీ పరిధిలో గల వెంకట్రావుపేట, కమ్మరిపేటలో ఐకెపి సెంటర్ వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదం వినోద్ యాదవ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించా మన్నారు. రైతులు పండించిన పంటలను దళారులకు అమ్ముకొని మోస పోవద్దని, ప్రభుత్వ కేంద్రాలను ధాన్యం అమ్మకానికి ఉపయోగించుకోవాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా రైతులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కాసుగంటి శ్రీనివాస్, భీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులు బలగం రాజేష్, పల్లి భీమయ్య, జిల్లా నాయకులు ఉరుమడ్ల లక్ష్మణ్, గ్రామశాఖ అధ్యక్షులు మక్క తిరుపతి, కొత్తపల్లి అజేయ్, బక్కూరి



నరేష్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, బీసీ సెల్ అధ్యక్షులు ముంజ కిసాన్, సోషల్ మీడియా ఇన్చార్జ్ భూరం అరుణ్, మాజీ సర్పంచులు అంగడి ఆనంద్, నవీన్ రెడ్డి, ఉత్కం శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చేపూరి, చెక్కపెల్లి శంకర్, నాగరాజ్, పెడిమల్ల గంగాధర్, కొత్తపల్లి కిరణ్, చెక్కపెల్లి సంజీవ్, బొమ్మెన ప్రశాంత్, చెల్పెల్లి నాగరాజ్, ఆవ శంకర్, రేండ్ల మధు, కోటగిరి రాజేశం, అడవుల రాజిరెడ్డి, తుక్కురి తుక్కయ్య ఆయా గ్రామాల రైతులు, మహిళలు తదిరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్, సానిటరీ ఇన్స్పెక్టర్ కు ఘన సన్మానం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కోరుట్ల మున్సిపల్ కమిషనర్ అల్లే మారుతి ప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలే అశోక్ లను సోమవారం ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, మాల యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 5 న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, ఈనెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను మున్సిపల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి జయంతి, వర్ధంతి వేడుకలను కూడా ఇకనుండి ఇదేవిధంగా నిర్వహించాలని వారు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు అందరి సహకారంతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజరెడ్డి, ఉయ్యాల నర్సయ్య, మాల సంఘ అధ్యక్షుడు పొట్ట లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, గోరుమంతుల సత్తయ్య, బలిజ సంతోష్ కుమార్, సామల్ల వేణుగోపాల్, కండ్లే మైకల్, బద్ది మురళీధర్, జాగిలం భాస్కర్ తదితరులు ఉన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



కోరుట్ల మండలంలోని చిన్న మెట్పల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో ఒడెల రామకృష్ణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతల ప్రకారము ప్రతి ఒక్కరూ కూలి వేతనంగా 307 రూపాయలు పడేవిధంగా పనిచేయాలని తెలిపారు. ఉపాధి హామీ జరిగే ప్రాంతాల్లో త్రాగునీరు, మెడికల్ కిట్ ఉంచాలని కార్యదర్శిని ఆదేశించారు. పల్లె ప్రకృతి వనము, నర్సరీ, హెల్త్ సెంటర్, నీటి సరఫరా లేని ప్రాంతాలలో ప్రత్యమన్నాయలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రేమలత, కారోబార్ రవి, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆది శ్రీనివాస్ ను సన్మానించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త

ప్రస్తుత వేములవాడ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాజీ వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరసత్వం పై చేసిన న్యాయపోరాటం లో దేశ అత్యున్నత న్యాయస్థానం ఆది శ్రీనివాస్ కు అనుకూలంగా తీర్పునిస్తూ, చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదు అని పేర్కొన్న సంగతి విధితమే. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు 25 లక్షలు చెల్లించాల్సిందిగా అదేవిధంగా న్యాయ ప్రాధికారిక సంస్థకు 5 లక్షల రూపాయలు రమేష్ బాబు చెల్లించాల్సిందిగా గతంలో ఇచ్చిన తీర్పులో దేశ సర్వోన్నత న్యాయస్థానం పేర్కొనగా ఈరోజు హైదరాబాద్ లో రమేష్ బాబు న్యాయవాదుల ద్వారా ఆది శ్రీనివాస్ కు 25 లక్షల రూపాయలు చెల్లించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు ఆది శ్రీనివాస్ ను శాలువాతో



సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ భారత పౌరసత్వం లేనప్పటికి చె న్నమనేని రమేష్ బాబు తప్పుడు అఫిడవిట్ సమర్పణ ద్వారా శాసనసభ్యునిగా ఎన్నికై ప్రభుత్వ నుండి జీతభత్యాల రూపంలో తీసుకున్న డబ్బులు మొత్తం రాష్ట్ర ప్రభుత్వం రికవరీ చేయాలని అన్నారు. జువ్వాడి కృష్ణారావు వెంట బొమ్మ శ్రీరాం చక్రవర్తి ఉన్నారు.

# దుంపేట విద్యార్థికి జిల్లా స్థాయి ప్రథమ బహుమతి.

కథలాపూర్ ప్రభాతవార్త



జిల్లా స్థాయిలో జరిగిన క్విజ్ పోటీల్లో దుంపేట యు.పి.యస్ పాఠశాల ప్రభంజనం సృష్టిం చింది, జిల్లా స్థాయి క్విజ్ పోటీలో 5వ తరగతి విద్యార్థి ఊడుగుల శ్రీవాన్ టీం జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి సాధించడంతో, ఊడుగుల శ్రీవాన్ కి పాఠశాల ఉపాధ్యా యుల బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, గ్రామ పెద్దలు అభినందించారు.ఇంతటి ఘనత సాధించి నందున ఈ విద్యార్థి భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని దుంపేట యుపిఎస్ ఉపాధ్యాయుల బృందం కోరారు

# పల్లె పల్లె నుండి బిఆర్ఎస్ సైనికులు కదలాలి


మేడిపల్లి, ప్రభాతవా ..



ప్రతి పల్లె నుండి బిఆర్ఎస్ సైనికులు భారీ సంఖ్యలో కదిలి ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తి లోజరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు హాజరై విజయ వంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు.. సోమవారం మేడిపల్లి మండల కేంద్రంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సభలో మన తెలంగాణ ..రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగించనున్నారని, ఈ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలందరూ కలిసికట్టుగా రావాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25వసంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా పార్టీ రజతోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలన్నారు. గ్రామ గ్రామాన ఈనెల 27న బిఆర్ఎస్ జండా ఎగురవేసి వరంగల్ సభకు తరలి వెళ్లాలని పిలుపు నిచ్చారు. అనంతరం మండల నాయకులతో కలిసి బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు రావాలని ఆహ్వాన పత్రికలు అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలో పలు కుల సంఘాలు, యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను కలిసి ఈనెల 27న వరంగల్ లో జరగబోయే బీఆర్ఎస్ రజతోత్సవ సభను రావాలని కోరుతూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఎన్నో రకాలుగా మోసం చేస్తుందని, ఈ సభలో ప్రజలను ఉద్దేశించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించనున్నారన్నారు. ఈ సభకు కోరుట్ల పట్టణ ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పలు కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

మేడిపల్లి, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్మూరి హరీష్ తండ్రి ఆర్మూరి నరసయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. వారి కుటుంబ సభ్యులను టిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు క్యాతాం సత్తిరెడ్డి మాజీ ఎంపీటీసీలు అజిత్ రావు , మేడిపల్లి ఎంపీటీసీ మకిలి దాసు, మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేశవేని కృష్ణ సీనియర్ నాయకులు ఆదిరెడ్డి,సురేష్, ఆర్మూరి వంశీ, డబ్బా బాబు గౌడ్, సురేష్, బుజ్జి మల్లేష్ తదితరులు ఉన్నారు...,

# బీర్పూర్‌లో ఘనంగా జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్..

**- ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగాన్నీ పరిరక్షించాలి**

**- మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

బీర్ పూర్ ప్రభాత వార్త:





జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలము లో అఖిల భారత కాంగ్రెస్ పిలుపు మేరకు జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో బీర్ పూర్ మండల కాంగ్రెస్ పార్టి నాయకులూ ఘనంగా నిర్వహించారు. బీర్ పూర్ మండల కేంద్రం లో తెలంగాణా తల్లి విగ్రహం నుండీ శాంతి స్థూపం వరకు బారి ర్యాలి నిర్వహించి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ ప్రతులను ప్రదర్శించారు. రక్షి ద్దాం.. రక్షి దాం.. రాజ్యాంగాన్ని రక్షి ద్దాం. అంబేద్కర్ ఆలోచన విధానం అమలు చేద్దాం. రాహుల్ గాంధీ నాయకత్వం వర్ధిల్లాలి.. జీవన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దారిపొడవున కదిలారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ ఫ్లెక్సీలు ప్రదర్శిస్తూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నినాదాల చేస్తూ డీజే పాటల మధ్య రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డీ మాట్లడుతూ స్వాతంత్ర్య పోరాటం ఒక వైపు అయితే దేశ స్వాతంత్రం ఒక వైపు అయితే దేశ స్వాతంత్ర అనంతరం ఈ భారత దేశ సమాజానికి మనకు కావలసిన హక్కును పౌర హక్కులను కల్పింపచేయబడే విదంగా రాజ్యాంగాన్ని మనకు అందింప చేసినటువంటి నవభారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ కుల మతాలకు అతీతంగా పోరాటం చేయడం తో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. దేశ స్వాతంత్రం కోసం పోరాడిన గాంధీజీ, అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం రక్షి ంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని జీవన్ రెడ్డి అన్నారు.

**ప్రతి ఒక్కరు దేశంపై అవగాహన పెంపొందించుకోవాలి**

అహింస యుతంగా దేశ స్వాతంత్రం సాధించిన గాంధీజీ స్ఫూర్తిదాయకం. ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని రక్షి ంచేందుకు కృషిచేయాలి. అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికి చెందిన వ్యక్తి కాదు.. అన్ని వర్గాల ప్రజల ఆరాధ్య దైవం.. అంబేద్కర్ రాజ్యంగంలో పొందుపర్చిన నిబంధనలతోనే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పొందుతున్న హక్కులు, రిజర్వేషన్లు పొందుతున్నారు. అంబేద్కర్ జీవన విధానం పై అవగాహన పెంపొందించుకోవాలి. రాష్ట్రంలోనీ అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జై బాబు జై భీమ్ కార్యక్రమం బీర్పూర్ మండలం ఇంచార్జ్ దినేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ యాదవ్ , ఉపాధ్యక్షుడు ఏఎంసి డైరెక్టర్ జోగి రెడ్డి, మాజీ ఎంపీపీ లు గుడిసె జితేందర్ యాదవ్, మసర్థి రమేష్ , ,పీసీసీ కార్యదర్శి బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి ముక్క శంకర్, సారంగపూర్ మండల అధ్యక్షుడు రాంచంద్ర రెడ్డి, మహంకాళి రాజన్న, నవీన్ రావ్, ధర్మపురి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింహులు, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ ఎంపిటిసిలు మల్లేశ్వరి తిరుపతి , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అఖిల్ గౌడ్, అభిలాష్ యాదవ్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, శ్రీనివాస్, గంగాధర్ ,లక్ష్ మణ్ ,శేఖర్ ,వంశీ, శంకర్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్, నియోజకవర్గ ఇంచార్జ్ స్వామి రెడ్డి గుండ మధు బండారి మధు అసాది హరీష్ వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు...

# డిగ్రీ కళాశాల్లో సెమిస్టర్ పరీక్షల నిర్వహణకు నిరాకరణ

**శాతవాహన వర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ కళాశాల యాజమాన్యాల సంఘం అల్టిమేటం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో త్వరలో విద్యార్థులకు జరగనున్న సెమిస్టర్ పరీక్షలకు సహకరించేది లేదని ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య సంఘం తేల్చి చెప్పింది, ఈ మేరకు సోమవారం యూనివర్సిటీ ఉన్నతాధికారులకు వినతి పత్రాన్ని అందజేసిన యాజమాన్య సంఘం సభ్యులు, పరీక్షల నియంత్రణ అధికారికి మూడు సంవత్సరాలుగా విడుదల చేయాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదలపై స్పష్టత ఇవ్వాలని, లేదంటే పరీక్షలు నిర్వహించబోమని తెలిపారు, బకాయిలు విడుదల జాప్యంతో కళాశాలల నిర్వహణ తమకు భారంగా మారిందని, అధ్యాపకుల వేతనాలు కూడా చెల్లించలేక పోతున్నామని, పెండింగ్ లో ఉన్న ఫీజుబకాయలు విడుదల చేయించే విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే దిశగా తప్పనిసరి పరిస్థితుల్లో పరీక్షల బహిష్కరణ నిర్ణయాన్ని సంఘం రాష్ట్ర శాఖ తీసుకుందన్నారు. రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సుప్మా పరిధిలోని కళాశాలలు పరీక్ష ఫీజులు చెల్లించవని, నిర్వహణకు సహకరించమని సుప్మ రాష్ట్ర కార్యదర్శి యాద రామకృష్ణ, జిల్లా కార్యదర్శి శ్రీపాద నరేష్



స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, అపూర్వ వేణు, ఇంద్రసేనారెడ్డి రవీందర్ శశాంక్ శ్రీనివాస్ రాజేందర్ కొలనూరు శేఖర్ రెడ్డి గూగ్గిల జగన్ గౌడ్ ఎన్టీఆర్ భూమేష్ వేణు కుమార్ లు పాల్గొన్నారు

## గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా, ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీఅశోక్ కుమార్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష ్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఆట వస్తువులను ఉపయోగించి పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

**-మల్యాల సిడిపిఓ వీరలక్ష్మి**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం డబ్బు తిమ్మాయపల్లి గ్రామంలో ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమానికి మల్యాల సిడిపిఓ వీరలక్షి ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలకు అనుగుణంగా దొరికే ఆట వస్తువులను ఉపయోగించి పిల్లలకి పరిజ్ఞానాన్ని పెంపొందించేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఎంఎల్ హెచ్ పి నవనీత మాట్లాడుతూ పిల్లలు, పెద్దలు అందరూ ఆరోగ్య దృష్ట్యా మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. కొడిమ్యాల సెక్టార్ సూపర్వైజర్ ఉమ, అంగన్వాడీ టీచర్లు పుష్పలత, రాజమణి, అంగన్వాడి సహాయకులు లత, ఆశా కార్యకర్త సంధ్య, తల్లులు, పిల్లలు హాజరయ్యారు.



# జగిత్యాల వార్త

## విద్యార్థులు పోటీ పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొనాలి

**– జిల్లా విద్యాశాఖాధికారి రాము**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయాలి జిల్లా విద్యాధికారి కె రాము పేర్కొన్నారు. రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా జగిత్యాల సమగ్రశిక్ష ఎ ఎం ఓ రాజేష్ పర్యవేక్షణ లో సోమవారం జిల్లా కేంద్రంలో జగిత్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల 3,4,5వ తరగతులకు, ఉన్నత పాఠశాలల 8,9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలకు హాజరైన జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ పోటీ పరీక్షలు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీస్తాయని, విద్యార్థులు అర్థం చేసుకుని చదివితే ఎప్పుడు పరీక్ష పెట్టిన విజయం సాధించవచ్చని, పోటీ పరీక్షలు విద్యార్థుల ప్రతిభకు గీటురాయి అని అన్నారు. ఈ నెల 19న ప్రతి మండలం లో మండల స్థాయి క్విజ్ పోటీలలో గెలుపొంది ఈరోజు జరిగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో పాల్గొని ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు మరియు పాల్గొన్న ప్రతి విద్యార్థికి మెడల్స్, సర్టిఫికెట్లను మరియు జ్ఞాపికలను బహుమతులుగా అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ పాల్గొన్నారు ఈ క్విజ్ లు నిర్మాణ, నిర్వహణ కు సహకరించిన గణిత, భౌతిక రసాయన, జీవ శాస్త్ర ఫోరం సభ్యులు శ్రీకాంత్ ,అశోక్, రాజగోపాల్, శ్రీనివాస్, చంద్రశేఖర్, సునీల్, తిరుపతి, రాజు లు మరియు రిసోర్స్ పర్సన్లు కడకుంట్ల అభయ్ రాజ్, దాసరి జయంత్, మాచర్ల మహేష్, అశోక్ లను జిల్లా విద్యాధికారి అభినందించారు. వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమం లో పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో కుమ్మరి పల్లె విద్యార్థుల ప్రతిభ

రాయికల్ ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికి తీయాలనే ఉద్దేశంతో సమగ్ర శిక్షా మరియు రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో జగిత్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల 3,4,5వ తరగతులకు, ఉన్నత పాఠశాలల 8,9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలలో పాల్గొన్న రాయికల్ మండల కుమ్మరి పల్లె పాఠశాల విద్యార్థులు షేక్ హమీద్ ద్వితీయ స్థానం, గుమ్మడి అక్షి త్ తృతీయ స్థానం సాధించి జిల్లా విద్యాధికారి రాము చేతుల మీదుగా మెడల్, జ్ఞాపిక మరియు సర్టిఫికెట్లను అందుకోవడం జరిగింది. వీరు ఈ నెల 19న మండల స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలో ప్రతిభ చూపి ఈరోజు జరిగిన జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరికృష్ణ, కడకుంట్ల వినోద్ కుమార్ లు అభినందించారు.

# ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం తగదు

**- కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి**

**-జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం

కొనుగోళ్లలో సంబంధింత అధికారుల అలసత్వం తగదని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. మెట్పల్లి మండలంలోని మెట్ల చిట్టాపూర్,మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ సోమవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని,భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం తరచు చెక్ చేయాలని, తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలన్నారు. ఎలక్ట్రికల్ తూకం మిషన్ ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేయాలని,కేంద్రాల్లో ఎలాంటిసమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ధాన్యం తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలును. కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్,డిఆర్డిఓ పిడి రఘువరన్, తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపిలు హద్దులు మీరి చికిత్స చేస్తే చర్యలు

**మండల వైద్యాధికారి ఎలాల అంజిత్ రెడ్డి**

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మెటుపల్లి మండల పరిధిలో ఆర్ఎంపి(గ్రామీణ వైద్య ఆరోగ్య సలహదారులు)లు ప్రజలకు హద్దులు మీరి నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వైద్యాధికారి ఎలాల అంజిత్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎస్సారెస్పీ ఫంక్షన్ హాల్లో మండల పరిధిలోని ఆర్.ఎం.పీలకు వారి విధులు, పరిధులకు సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని సోమవారం అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈసందర్భంగా మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్.ఎం.పీలు ఎవరు కూడా రోగులకు ఐ.వి ఫ్లూయిడ్స్ పెట్టడం,ఇంజక్షన్ లు చేయకూడదని, రోగికి ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని,తమ పరిది ధాటి చికిత్స చేసిన ఆర్ఎంపీ లపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.ముఖ్యంగా గ్రామీణ వైద్య ఆరోగ్య సలహాదారులు(ఆర్.ఎం.పిలు) వారు ఆయా హాస్పిటల్స్ పేర్లతో బోర్డులను ప్రదర్శించకూడదని,క్లినిక్‌లు,హాస్పిటల్, వైద్యశాల, ఆరోగ్య సంరక్షణ కేంద్రం,దవాఖాన వంటివి పేర్లు ఎట్టి పరిస్థితిలో వాడకూడదని అన్నారు.తమ వద్దకు వచ్చిన వారికి ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, యాంటీ బయో టిక్స్ సూచించకుండా



ప్రభుత్వ నిబంధనలు పాటించాలని,ప్రజలకు ఆర్ఎంపి లు మందులు అమ్మకూడదన్న ప్రభుత్వ నిబంధనలను తప్పకుండా పాటించాలని అన్నారు. ఈసమావేశంలో మండల ఆర్ఎంపీ, పిఎంపి నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# వర్షకొండ, ఎర్దండి సబ్ స్టేషన్ లకు విద్యుత్ పునరుద్ధరణ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఈనెల 18న ఇబ్రహీంపట్నం, మేడిపల్లి పడమర సెక్షన్ల పరిధిలో భారీ ఈదురు గాలులు, వడగళ్ల వాన వల్ల 33 కెవి లైన్ లో స్తంభాలు విరిగి వర్షకొండ, ఎర్దండి సబ్స్టేషన్ లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి తాత్కాలికంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరిగింది.గత నాలుగు రోజులుగా ఆరు ఏజెన్సీల ద్వారా 40 మంది కార్మికులు అన్ని గ్రామాల్లో పనులు చేపడుతున్నారు. విరిగిన 165 స్తంభాలు, పడిపోయిన 24 ట్రాన్స్ఫార్మర్లు వల్ల విద్యుత్ శాఖకు సుమారు రూ.40 లక్షల నష్టం వాటిల్లింది. వీటిని సరిచేసే క్రమంలో అధికారులు, సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన శ్రమిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నానికి రెండు సబ్స్టేషన్ లకు ఇబ్రహీంపట్నం ఫీడర్ నుండి యధావిధిగా విద్యుత్ పునరుద్ధరించారు.ఈ పనుల పర్యవేక్షణలో ఎన్పీడీసీఎల్ జిల్లా ఎస్ఈ శాలియా నాయక్, డీఈ లు గంగారాం, రవీందర్, ఏడీఈలు మనోహర్, వరుణ్ కుమార్, జవహర్లాల్ నాయక్, అంజన్ రావ్, రఘుపతి, ఏఈలు సతీష్, ప్రశాంత్, రవి, వివిధ మండలాల సిబ్బంది పనులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, కార్మికుల కృషిని కొనియాడుతూ, మరో రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో అన్ని గ్రామాల్లో పునరుద్ధరణ పనులు చేసి పూర్వపు స్థితిని నెలకొల్పుతామని ఎస్ఈ శాలియా నాయక్ పేర్కొన్నారు.

# బడిబాట పోస్టర్ ఆవిష్కరణ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని తిమ్మాపూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం బడిబాట పోస్టల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రాల విజయలక్ష్మి ్మ మాట్లాడుతూ పాఠశాలలో శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేస్తున్నామని, అలాగే ఎల్కేజీ నుంచి ఐదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం బోధన ఉంటుందని తెలిపారు. శారీరక మానసిక వికాసానికి యోగ, కరాటే, డాన్స్ తో పాటు కల్చరల్ ప్రోగ్రామ్లు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన ఉం టుందని అధిక ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలలో చేర్పించవద్దని సూచిం చారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, బట్టలు, రుచికరమైన మధ్యన భోజనం వసతులు ఉంటాయని తెలి యజేశారు. అనంతరం విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి కరప త్రాలు పంచుతూ, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చర్చించాలని గ్రామ స్తులకు వివరిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు తులసి వేణుగోపాల్, కల్లూరి నరేష్, అంగన్వాడి టీచర్లు గిరిజ, రత్నమాల, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన షాపులను సీజ్ చేసిన ట్రస్ట్ అధికారి విక్రం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:



శిథిల అవస్థకు చేరిన 6 షాపులను సోమవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో సీజ్ చేయడం జరిగినది దేవాదాయ ధర్మాదాయ శాఖ ఎద్మల లక్ష్మారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ పట్టణంలోని ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గల షాప్ నెంబర్ 23139 నుండి 23144 వరకు 6 షాపులు లీజు కాల పరిమితి 31 జనవరి25 రోజున ముగిసియున్నది షాపుల లీజు దారులకు తేదీ13 జనవరి 25 రోజున నోటీసు ద్వారా తెలపడం జరిగినది మరియు వార్త ప్రచురణ పేపర్ ద్వారా 26 మార్చ్ 25 తెలపడం జరిగినది అట్టి పేపర్ ప్రచురణ ప్రతి షాప్ నందు అతికించడం జరిగినది మరియు మెట్పల్లి మున్సిపల్ కార్యాలయం వారు గతంలో ట్రస్ట్ బిల్డింగ్ పరిస్థితి బాగాలేదు అని హెచ్చరిక చేసి ఉన్నారు కావున వచ్చేది వర్షాకాలం ఉన్నందున ట్రస్ట్ భవనం చుట్టుప్రక్కల వారికి షాపులలో ఉన్నటువంటి వారికి పకృతి వైపరీత్యం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున సోమవారం ప్రస్తుతము షాపులు నడుపుకుంటున్నటువంటి వారి సమక్షంలో ట్రస్ట్ చైర్మన్ కొమ్ముల సంతోష్ రెడ్డి డైరెక్టర్ సత్యనారాయణ మరియు సిబ్బంది కే రాజేందర్ ఆర్. గంగాధర్ జి శివ కేశవ్ సమక్షంలో షాపులకు సీల్ వేయడం జరిగినది అని ట్రస్ట్ కార్యనిర్వహణ అధికారి ముద్దం విక్రమ్ తెలిపినారు.

# మెట్‌పల్లి వార్త

## బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడికి సన్మానం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన స్వర్ణకార కులస్తుడు,న్యాయవాది తొగిటి రాజశేఖర్ ను పట్టణంలోని స్వర్ణకార సంఘంలో మెటుపల్లి వెండి బంగారు వర్తక సన్నఘ, సిల్వర్ జువెల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానిం చారు. ఈసందర్భంగా రాజశేఖర్ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని సంఘ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి,వ్యాపార సంఘ అధ్యక్షులు నాంపల్లి మారుతి,ఇల్లెందుల శ్రీధర్,నాయకులు తొగిటి రమేష్, బిజ్జరపు భూమేశ్వర్, వంగల మహేందర్,తాడూరి శ్రీనివాస్,గన్నారపు కిషన్, మహేష్,శేఖర్, ఏలేశ్వరం వెంకట నర్సయ్య, ఇల్లెందుల శ్రీనివాస్, తొగిటి సత్యనారాయణ,వంగల మహేష్,విజయ్,భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

మల్లాపూర్ ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లాపూర్ విద్యార్థులకు మల్లాపూర్



మండల కేంద్రానికి చెందిన గడ్డం సోమ రెడ్డి సోమన రోజున వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డిమాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని కాబట్టి విద్యార్థులందరూ క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, సురేష్ ,నరసయ్య ,శివరాం, సలీం ,సౌజన్య ,సాజిద్ ,రమేష్ రాజశేఖర్ ,మరియు వ్యాయామ ఉపాధ్యాయులు విక్రమ్ మరియు గడ్డం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేములకుర్తి ఇబ్రహింపట్నం లింక్ రోడ్డు అనుమతి ఇప్పించండి

**ఎంపి అరవింద్‌కు బిజెపి నాయకుల వినతి**

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

ఇబ్రహింపట్నం మండలం లోనీ వేములకుర్తిఇబ్రహీంపట్నం గ్రామాల అటవి లో మార్గం లో ఆగిపోయిన లింకు రోడ్డుకు అనుమతులు ఇప్పించి పనులు ప్రారంభించేలా చూడాలని సోమవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను వేములకుర్తి గ్రామ బిజెపి నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇబ్రహింపట్నం మండల కేంద్రనికి వెళ్ళె లింక్ రోడ్డు 1.4 కిలో మిటర్ల మేర అటవీ శాఖ అనుమతి లేకుండా మార్గమధ్యంలో అగిపోయిందని దాదాపు 7 సవత్సరాలు గా మండల కేంద్రకు వెళ్ళె విధ్యర్థులు, పలు ప్రభుత్వ కార్యలయంకు వెళ్ళె ప్రజలకు తివ్రంగా ఇబ్బంది అవుతోందని చోరవ చుపి పనులు వెంటనే జరిగేలా అటవిశాఖ అనుమతి ఇప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రచకోండ యాదగిరి, రాష్ట్ర నాయకులు డాక్టర్ చిటినేని రఘు, మండల అధ్యక్షుడు బాయి లింగరెడ్డి, నాయకులు కోటగిరి వెంకటస్వామి, మాలేపు శ్రీనివాస్ , పొన్నం గణేష్, సున్నం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లతో కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర

### మే 1న మేడే ఘనంగా నిర్వహించాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



బిజెపి పాలిత రాష్ట్రాలలో కార్మికుల పని గంటలు పెంచి కార్మికుల శ్రమను దోచుకుంటున్న తీరును ఖండిస్తూ కార్మిక చట్టాలను రద్దుచేస్తూ నాలుగు లేబర్ కోడులు తీసుకో రావటమే కాకుండా కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం బీజేపీ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు తెలిపారు . సోమవారంసిరిసిల్ల బివై నగర్ అమృత లాల్ శుక్ల భవన్లో సిపిఎం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. మేడే జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక చట్టాల సవరణ ద్వారా కార్మికులను యజమానులకు పెట్టుబడిదారులకు బానిసలుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు చెంప పెట్టు కావాలని అన్నారు కార్మిక వర్గానికి కనీస వేతనాలు ఇవ్వకపోగా కార్మిక చట్టాలను సవరించి ప్రశించే హక్కును సంఘాలు ఏర్పాటు చేసే హక్కును రద్దు చేస్తున్నారని ధ్వజమెత్తారు . కార్మిక చట్టాలను సవరణ చేస్తే 8 గంటల స్థానంలో 12 గంటల పని దినాలు అమలు అవుతాయని అన్నారు కార్మికులపై పని గంటలు పెంచి పెట్టుబడిదారులకు ఆదాయాన్ని సమకూర్చడానికి కేంద్రమే లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నదని విమర్శించారు . సవరించిన కార్మిక చట్టాలు అమలులోకి వస్తే సంపద కేంద్రీకరణ పెరుగుతుందని ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలు పెరుగుతాయని హెచ్చరించారు . కార్మిక వర్గం కార్మిక చట్టాల సవరణపై తిరగబడకపోతే కార్మికులు యజమానులు పెట్టుబడిదారులకు బానిసలుగా మారాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు చట్టాలు అమలులోకి వస్తే ప్రభుత్వం పూర్తిగా ప్రైవేటీకరణ విధానాలకు పాల్పడుతుందని విమర్శించారు .చట్టాల వల్ల రిజర్వేషన్లు ఎత్తివేస్తారని దీని వల్ల సామాజిక వివక్ష ఇంకా పెరుగుతుందని హెచ్చరించారు. కార్మిక వర్గ ఐక్యత సమరశీల పోరాటాల ద్వారా మాత్రమే కార్మిక చట్టాల సవరణకు సంత్సరాలుగా కేంద్రం వెనుకడుగు వేసిందని కానీ మళ్ళీ ఇప్పుడు చట్టాల సవరణ కు పార్లమెంటు ఆమోదం ద్వారా మరోసారి చేస్తున్న ఈ ప్రయత్నాన్ని అడ్డుకోవాలని అన్నారు . దేశం ఎదుర్కొంటున్న అనేక రకాల సంక్షోభాలను పెడచెవిన పెట్టి కార్మిక చట్టాల సవరణ ద్వారా పెట్టుబడుదారి సేవలో తరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మేడే ఘనంగా నిర్వహించాలన్నారు .మే 1న అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని గ్రామ గ్రామాన వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు .ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి , జవ్వాజి విమలక్క , కోడం రమణ , మల్లారపు అరుణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య, అన్నల్దాస్ గణేష్ , సూరం పద్మ , రమేష్ , చంద్ర , నాయకులు రామంచ అశోక్ సిరిమల్లె సత్యం, కుమ్మరి కుంట కిషన్,నరేందర్ , ఎస్ రాములు ,దినకర్ , నక్క దేవదాస్ , సురేష్ కమలాకర్ , జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## వెంటనే వరి ధాన్యాన్ని సేకరించాలి

### లేనియెడల రైతులందరూ పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతాం.

.ముస్తాబాద్ , ప్రభాతవార్తా



జన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడెం గ్రామంలోని ఐకెపి మహిళ ఇంద్ర శక్తి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. చిట్టినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐకెపిలో ఎండిన వరి ధాన్యానీ ఆరవోసి కుప్ప పోసి కానీ దగ్గరికి చేర్చిన ఇప్పటివరకు ధాన్యం సేకరించి వారు అధికారులు కరువయ్యారు. రైతులు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో రైతన్నలు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నారు. రైతులు ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ ఎదుర్కోలేదు అని అన్నారు, ఈ అకాల వర్షాల వల్ల ఎప్పుడు వరి ధాన్యం తడిసి పోతాదని భయంతోనే రైతులకు ఐకెపి సెంటర్ దగ్గర్నే ఉంటున్నామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కాంట పెట్టిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్ లోకి పంపించాలని తెలిపారు. వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకపోతే రైతుల అందరం కలిసి రోడ్డు పైకి వచ్చి ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారూ.

## నిరక్ష్యపు డ్రైవింగ్ తో ప్రమాదానికి కారకుడైన వ్యక్తికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో జరిమానా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవా

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నిరక్ష ్యంగా వాహనం నడిపి వ్యక్తి ప్రమాదానికి కారకుడైన వ్యక్తికి రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 6000/రూపాయల జరిమానా విధించడం జరిగిందని పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. దెబ్బలు తగిలిన వ్యక్తికి 50,000/ రూపాయల పరిహారం చెల్లించాలని సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పువెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు .సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేటకు చెందిన ఒగ్గు భూమేష్ 23.11.2018 న అందాజా 8:15 నిమిషాలకు సంచాల పని ముగించుకొని రాజీవ్ నగర్ నుండి సిరిసిల్లకు ఇంటికి తిరిగి తన మోటార్ సైకిల్ పై వస్తుండగా మినీ స్టేడియం దగ్గరకు వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ఆటో డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా ఆటో నడుపుకుంటూ వచ్చి తన భర్త నడుపుతున్న మోటార్ సైకిల్ కు ఎదురుగా వచ్చి ఢీకొట్టగా నా భర్తకు కుడి చేతికి కుడి కాలికి రక్త గాయాలు అని భార్య వరలక్ష్మి ్మ ఆటో డ్రైవర్ పై గోవిందుల నరేష్ రాజీవ్ నగర్ సిరిసిల్ల పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా అప్పటి ఎస్సై రమేష్ నిందితుడు గోవిందుల నరేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేసినారు.కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ కోర్టులో (9) తొమ్మిది మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుమల్ల సందీప్ వాదించారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ నేరం రుజువు కావడంతో నిందితుడైన గోవిందుల నరేష్ కి రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు 6000/ రూపాయల జరిమానా మరియు దెబ్బలు తగిలిన వ్యక్తికి 50 వేల రూపాయలు పరిహారం చెల్లించాలి అని తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ సిఐ కృష్ణ తెలిపారు.

## బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబ సభ్యులకు పరామర్శి

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని జవహర్ లాల్ నాయక్ తండా బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా రాజు నాయక్ తల్లి భారస సీనియర్ నాయకులు భూక్యా రాంజి నాయక్ తల్లి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో స్వర్గస్థులయిన, సందర్బంగా వారి కుటుంబాలకు స్థానిక భారస నాయకులతో కలిసి పరామర్శించిన సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం,మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు గుగులోత్ సురేష్ నాయక్, స్థానిక తాజా మాజీ సర్పంచ్ భూక్యా శ్రీనివాస్ నాయక్,భారస నాయకులు గొర్రె రంజిత్ కుమార్,భారస ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్యా దర్శింగ్,సింగల్ విండో డైరెక్టర్ గజ్జెల ఆనందం,గర్జనపల్లి గ్రామశాఖ గొల్లపల్లి రాజు,సీనియర్ నాయకులు భూక్యా రాజు నాయక్, సీతారాం నాయక్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు భూక్యా మహిపాల్ నాయక్, తదితరులు వున్నారు

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని బిఅర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగామండల కేంద్రం నుంచి 300 మంది తరలింపుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు మండల అధ్యక్షుడు రాజన్న పేర్కొన్నారు.అనంతరం సభకు వచ్చే వారి జాబితాను మండలద్యక్షుడు రాజన్న కు పట్టణ అధ్యక్షుడు జగన్ అందించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ తంగళ్లపల్లి నేతలు,మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదోడి చికిత్స కోసం వాయుపుత్ర సభ్యుల విరాళం


ఇల్లంతకుంట, ప్రభాతవా



ఇల్లంతకుంట గ్రామంలో రాగుల సంతోష్ అనే పేదోడి చికిత్స కోసం వాయుపుత్ర అసోసియేషన్ సభ్యులు సోమవారం ఆర్థిక సాయం అందించారు. బాధితుడు వెల్డింగ్ పనిచేస్తుండగా గ్యాస్ పైప్ లీకై కాలిన గాయాలతో ఇబ్బంది పడుతున్న తీరుకు స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు నగదు అందించారు. బాధితుడు తొందరగా కోలుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తిప్పారపు సురేష్ కుమార్, ఉపాధ్యక్షులు కోటపల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శి నాగరాజు, కోశాధికారి గోగి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు మామిడి తిరుపతి, మరియు సంఘ సభ్యులు తిప్పారపు సంతోష్ కుమార్, మామిడి హరీష్,మామిడి నరేష్, లంకోజు చంద్రం, దాసరి రాజు, ధమ్మని చంద్రం, కోడి ముంజ తిరుపతి,గోకులకొండ మహేందర్, శ్రీధర్ మామిడి నరేష్ ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బడిబాట

ఇల్లంతకుంట, ప్రభాతవా



మండలంలోని కందికట్కూర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. బడి ఈడు పిల్లలందరినీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య మరియు ఇంగ్లీష్ మీడియం బోధించడం జరుగుతుందని, తప్పకుండా మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. గతములో పిల్లలు సాధించిన ప్రగతి గూర్చి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ మరియు మాజీ ఎంపీటీసీ యాస తిరుపతి, న్యాత అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు, అంగన్వాడి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండన్నపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

## -- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం గుండన్నపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవంతో పాటు ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని ఆకర్షించాయి. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడుతూ



గ్రామస్తుల సహకారంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు విద్యార్థులను ఇతర ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా గుండన్నపల్లి లోని ప్రాథమిక పాఠశాలలో చదివించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ప్రైవేట్ పాఠశాలలు ధీటు గా విద్యార్థులకు విద్య బోధన అందిస్తున్నామని అన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలకు పంపడంతో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బోధన అందిస్తున్నామని అన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ కొప్పుల లక్ష్మి స్వామి మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో విద్యార్థులు ఇతర పాఠశాలలకు వెళ్లకుండా మంచి విద్యను అందించాలనే లక్ష్యంతో ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు సొంత డబ్బులతో ఇద్దరు వాలంటరీ టీచర్లను నియమించుకున్నట్లు తెలిపారు. ప్రాథమిక పాఠశాల మన ఊరు – మనబడి లో ఎంపికై అన్ని వసతులు సమకూర్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, అంజలి, మాళవి, మాజీ ఉప సర్పంచ్ ఐలయ్య, రాధ, అంజయ్య, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సుల్తానాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల

## డిజిటల్ బోధనతో విద్యార్థులకు మెరుగైన బోధన

ప్రభాతవార్త ఎలిగేడు

విద్యా వ్యాపారంగా మారిన రోజుల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు విద్యను బోధిస్తున్న ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు తరగతి గదుల్లోనే విద్యార్థుల బహుశత్తు రూపుదిద్దుకుంటుందన్న వాస్తవాన్ని ఆ పాఠశాల ఉపా ధ్యాయులు గ్రహించారు గనుకనే ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు సుశిక్షులైన ఉపాధ్యాయులు ఉండడంతో ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల కన్నా మెరుగైన ఫలితాలు రావడంతో గ్రామంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోని తమ పిల్లలను చదివించడానికి ఆసక్తి చూపుతున్నారు. పాఠశాల ఆవరణంలో అహల్లాదకరమైన వాతావరణం పాఠశాల పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో విద్యార్థులు శ్రద్ధతో విద్యను అభ్యసిస్తున్నారు పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి టమాటా క్యాబేజీ బెండకాయ వంకాయ కాలిఫ్లవర్ లాంటి కూరగాయలు పండించి మధ్యాహ్న భోజనానికి వినియోగించడంతోపాటు వేరే పాఠశాలలో కూడా అందిం చడంతో జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష సుల్తాన్పూర్ పాఠశాలను సందర్శించి కిచెన్ గార్డెన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించడంతో ఉపాధ్యాయులు అన్ని రకాల కూరగా యలను పండిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపా యాలను కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల నిధులను మంజూరు చేయడంతో సర్పంచి అర్చన పెల్లి వెంకటేశ్వరరావు ప్రత్యేక శ్రద్ధతో పాఠశాల గదులను అందంగా తీర్చిదిద్దారు. పాఠశాలల్లో 24 గంటలు మంచినీటి సర ఫరా చేస్తున్నారు మూత్రశాలలను రిసోర్టు తరహాలో పునర్ నిర్మించడం వల్ల బాలబాలికలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించారు పాఠశాల తరగతి గదులు గాంధీ అంబేద్కర్ అబ్దుల్ కలాం సర్వే పల్లి రాధా కిషన్ లాంటి మహాత్ముల ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి విజ్ఞాన సంపదను అందించడానికి ప్రతి ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకు ంటున్నారు కార్పొరేట్ విద్యాలయాల్లో అందిస్తున్న విద్య కంటే 100!! విద్య ను అందిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర చారి తెలిపారు దాతల సహకారంతో కంప్యూటర్లు కొని ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు ప్రభుత్వం అందిస్తున్న డిజిటల్ విద్యపై విద్యార్థులు అవగాహన కల్పించి మెరుగైన ఫలితాల కోసం శాయశక్తుల కృషి చేస్తున్నారు దాతల సహకారంతో జూన్ నుండి విద్యార్థుల సౌకర్యం కోసం బస్సు కూడా ఏర్పాటు చేస్తున్నామని మాజీ సర్పంచి వెంకటేశ్వరరావు తెలిపారు



# సింగరేణి నిధులతో ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

## జనగామలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి నిధులతో ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కృషి చేయడం జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 సిఎస్ఆర్ నిధులతో జనగామ గ్రామంలో పలు అభివృద్ధి పనులను సోమవారం చేపట్టారు. ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ హాజరై



పనులను ప్రారంభించారు. అనంతరం నిర్మాణ దశలో ఉన్న ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల కాలనీలలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కార మార్గంగా సుమారు 25 కోట్ల వ్యయంతో ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ పనులను చేపట్టడం జరుగుతుందని, ప్రస్తుతం నిర్మాణ దశలో ఉందని, మరికొన్ని నెలల్లో పూర్తి చేసుకొని ప్రారంభించుకోవడం జరుగుతుందని, ఈ ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ద్వారా సింగరేణి ఉద్యోగుల కుటుంబాలకు ప్రతి ఇంటికి సురక్షి త నీటిని అందించటం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం సింగరేణిలోనే మెదటిసారిగా అతిపెద్ద ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్‌ను గోదావరిఖనిలో నిర్మించటం గొప్ప విషయమని, ఇందుకు గాను సింగరేణి యాజమాన్యాన్ని అభినందించారు. ఇది పూర్తయితే ఆర్జీ 1, 2, 3, సెంటినరీ కాలనీ వరకు ఉన్న సింగరేణి కాలనీలకు సురక్షి త మంచి నీటిని అందించటం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా గోదావరిఖనితోపాటు చుట్టూ ఉన్న గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలని చేపట్టడం జరుగుతుందని, ఇందులో భాగంగా జనగామలో సింగరేణి నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలని ప్రారంభించుకోవటం జరిగిందని తెలిపారు. సింగరేణి ప్రభావిత గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా సుమారు రూ.15 లక్షలు సింగరేణి నిధులతో దోభీ ఘాట్, శౌచాలయం, వాటర్ ట్యాంక్, రెస్ట్ షెల్టర్, బోర్‌వెల్ చేపట్టడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్దే నిజమైన రాష్ట్ర అభివృద్ధని, సింగరేణి వంటి ప్రభుత్వరంగ సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామాభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, నాయకులు ఎఐటియుసి సెంట్రల్ సెక్రటరీ కె.స్వామి, డిజిఎం పర్సనల్ డి.కిరణ్ బాబు, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, డిజిఎం ఫారెస్ట్ కర్ణ, ఎస్‌సి సివిల్ వర ప్రసాద్, డివైఎస్‌సి సివిల్ వసంత్ కుమార్, నాయకులు మహంకాళి స్వామి, ముస్తాఫా, పొలసాని శ్రీనివాస్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, జనగామ శివ, జనగామ సాయిల్, నారాయణ, శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

టిడిపి సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని టిడిపి రామగుండం కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు కోటగిరి పాపయ్య అధ్యక్షతన సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి టిడిపి రామగుండం నియోజక వర్గ మాజీ ఇన్‌ఛార్జి పెద్దపల్లి సత్యనారాయణ హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించి, పార్టీ సభ్యత్వం పొందిన వారికి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ప్రజాసేవలో ఎప్పుడూ ముందుంటుందని, ప్రజలందరి సహకారంతోనే రానున్న రోజులలో పార్టీ పునర్ వైభవం సంతరించుకుంటుందని తెలిపారు. దీని కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సంగేపు రాజు, పార్టీ సీనియర్ నాయకులు చిటికెల ా జ లి ం ం తదితరులున్నారు.

# పది క్వింటాల్ల మొక్కజొన్నలు చోరి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన రైతు జీల



మల్లేష్ తాను పండించిన మొక్కజొన్నలు శుభ్రం చేసి పొలం వద్ద ఉంచి ఆదివారం రోజు రాత్రి ఇంటికి వచ్చారు. తెల్లవారి వెళ్లి చూసే సరికి దాదాపు పది క్వింటాల్ల వరకు అయ్యే మొక్కజొన్నలు దొంగలు ఎత్తుకుపోయారని లబో దిబో అంటున్నాడు. వెంటనే 100 కి సోమవారం రోజున డయల్ చేసి ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి సమాచారం తీసుకు న్నారు. దొంగతనం జరిగిన తీరును చుట్టు పక్కల ప్రాంతాన్ని పరిశీలిం చారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని పోలీసులు తెలుపుతున్నారు. వ్యవసాయ పొలాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలంటున్నారు.

# లక్ష్మీపూర్ లో ఉచిత పశు వైద్య శిబిరం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లక్ష్మీ పూర్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్య



అధికారులు డాక్టర్ అరవింద రెడ్డి, డాక్టర్ సుస్మిత మాట్లాడుతూ.. పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ కోసం గ్రామంలోని 526 పశువులకు ఉచితంగా టీకాలు వేయడం జరిగిందని తెలిపారు. ఉచిత పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రఫుల్లా,విజయలక్ష్మి ,సంధ్యా రాణి,కిరణ్ ,కనకయ్య ,అనిత, పోచయ్య, రాజయ్య ,కొమురమ్మ ,మల్లయ్య ,వెంకటయ్య ,మరియ,కుమార్ ,అరుణ్ సాగర్, రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దంపేటలో మౌలిక వసతులు కల్పించాలని ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో ఏర్పాటు చేసిన భూనిర్వాసిత గ్రామాల రివ్యూ సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ఎన్టీపీసీ అధికారులకు కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేష్ సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామంలో మౌలిక వసతులు కల్పించాలని, 100 కరెంట్ పోల్స్, 150 ఎల్ఈడి బ్లైట్స్ యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి, కార్పొరేట్ స్కూల్ కూడా ఏర్పాటు చేయాలని, భూనిర్వాసితులకు అండగా నిలవాలని ఈ వినతి ద్వారా కోరారు.

# రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు రద్దు

సుల్తానాబాద్, ప్రభాతవా

రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మంగళవారం ఏర్పాటు చేసిన రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు అనివార్య కారణాల వలన మంగళవారం రద్దు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ ప్రకటనలో పేర్కొన్నారు. తదుపరి ఇంటర్వ్యూల తేదీని తెలుపుతామన్నారు.

# నేటి తరానికి అంబేద్కర్ స్ఫూర్తిదాయకం

**అంబేద్కర్ ను దళితులకే పరిమితం చేయడం సరికాదు**

**చదువునంతా దేశానికి ధారపోసిన గొప్పనేత**

**అంబేద్కర్ చరిత్రను కనుమరుగు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర**

**అంబేద్కర్ ఆశయాలను అమలుచేస్తున్న పార్టీ బిజెపికేంద్ర**

**హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

*కరీంనగర్,ప్రభాతవార్త:*

భారతదేశ చరిత్రలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎదుర్కొన్న అవమానాలు మరెవరూ ఎదుర్కోలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, అడుగడుగునా హేళనకు గురైన వాటినే సోపానాలుగా చేసుకుంటూ, అనుకున్న లక్ష్యానికి చేరుకోవడంతోపాటు తన చదువునంతా సమాజ శ్రేయస్సుకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ధారపోసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న సమస్య, అవమానాలు ఎదురైతే లక్ష్య సాధన నుండి పక్కకు తప్పుకుంటున్న నేటి తరానికి అంబేద్కర్ జీవితమే స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ ను దళిత జాతికే పరిమితం చేయాలని కాంగ్రెస్ కుట్ర చేసిందన్నారు. నిజానికి భారత జాతికి అంబేద్కర్ దేవుడని అభివర్ణించారు. ఆ మహనీయుడి చరిత్రను నేటి తరానికి తెలియజేసేందుకే సామాజిక సమరసత దినోత్సవాల పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కేంద్రం లోని శుభమంగళ గార్డెన్స్ లో సోమవారం నిర్వహించిన 'సెమినార్' లో బండి సంజయ్ ప్రసంగించారు. అంబేద్కర్ పడిన అవమానాలు ఎవరూ పడలేదన్నారు. అవమానాలను అధిగమించి ఉన్నత విద్యను అభ్యసించి సమాజ మార్పుకు తీవ్రంగా యత్నించారు. అంబేద్కర్ కొందరివాడు కాదు, అందరివాడు. సమాజానికి ఆరాధ్య దైవమయ్యాడు. అంబేద్కర్ ది అత్యున్నత గొప్ప చరిత్ర. చిన్న సమస్య వస్తే అసహనానికి లోనై లక్ష్య సాధనలో వెనక్కు వెళుతున్న నేటి తరానికి అంబేద్కర్ జీవితం స్ఫూర్తిదాయకం. ఆర్థిక శాస్త్రంలో పీహెచ్ డీ చేసిన తొలి భారతీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. దేశానికి అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించి యావత్ ప్రపంచమే గర్వించదగ్గ అత్యున్నత ప్రజాస్వామ్యానికి బాటలు వేసిన గొప్ప మేధావి. ఇయాళ ఇంత స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నామంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చలువే. దళిత, బడుగు, బలహీనవర్గాల బిడ్డలంతా రిజర్వేషన్ల ఫలాలు అనుభవిస్తున్నారంటే ఆయనే కారణం. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి పదవులుసహా ఉన్నత పదవుల్లో దళిత, బహుజన బిడ్డలు కొనసాగుతున్నారంటే ఆ మహానుభావుడు పెట్టిన భిక్షే. ఆయన లేకుంటే మనం ఏమై పోతుంటిమో, ఎంతటి దుర్భర జీవితాలను అనుభవిస్తుంటిమో తలుచుకుంటేనే భయమేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే.... ఆయన ఒక జ్ఞాన శిఖరం, భారతదేశ భవిష్యత్తు. ఆయన జీవితమే దేశ ప్రజలందరికీ గొప్ప సందేశం. ఆయన రాసిన రాజ్యాంగమే మనందరికీ నిరంతరం రక్ష. అంతటి గొప్ప మహనీయుడి పుట్టకనుండి చనిపోయేదాకా జీవితమంతా కష్టాలే. అడుగడుగునా అవమానాలే. అత్యంత నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి తినడానికి తిండలేక పస్తులున్నడు. అంటరానివాడికి చదువెందుకని సమాజమంతా హేళన చేసింది. స్కూల్ వెలివేసినా, అడగడుగునా అవమానించింది. అయినా కుంగిపోలే, అదరలే, బెదరలే. అంతకంటే కసితో చదువుకున్నడు. కరెంట్ లేకపోయినా వీధి దీపాల కింద, గుడ్డి దీపాల కింద చదువుకున్నడు. ఒక్క పూట తిండి తింటూ చదువుకున్నడు. ఉన్నత విద్యకు పైసల్లేకుంటే బరోడా మహారాజ్ దగ్గర 10 ఏళ్లపాటు పనిచేస్తానంటేనే ఆ సదువుకు పైసలిస్తామంటే ఒప్పుకున్నడంటే చదువు మీద ఎంత మక్కువే అర్ధమైతది. ఇయాళ ఆ చదువే మనందరికీ దారి చూపిస్తోంది. మన జీవితాల్లో వెలుగులు నింపుతోంది. అంతటి మహనీయుడిని కాంగ్రెస్ పార్టీ జీవితాంతం అనేక అవమానాలకు గురిచేసింది. బ్రిటీష్ పాలనను మించి అవమానించింది. అంబేద్కర్ ను చరిత్రను తెరమరుగు చేసేందుకే అడుగడుగునా యత్నించింది. ఆ జ్ఞాన శిఖరాన్ని దళిత జాతికే పరిమితం చేయాలని చూసింది. చరిత్ర అంటే డూప్లికేట్ గాంధీ కుటుంబానిదే అన్నట్లుగా విపరీతమైన ప్రచారం చేసుకుని ఆయనను తక్కువ చేసింది. ఆర్టికల్ 370 దేశానికి మంచిది కాదని, ఒకే దేశానికి రెండు చట్టాలు కరెక్ట్ కాదని అంబేద్కర్ తీవ్రంగా వ్యతిరేకిస్తే, ఆయనను అవమానిస్తూ ఆ ఆర్టికల్ ను ఆమోదించింది. హిందూ స్మృతి బిల్లును ఆమోదించింది. హిందూ కోడ్ బిల్లును ప్రవేశపెడితే అడ్డు తగిలి అవమానించింది. కాంగ్రెస్ తీరుతో విసిగిచెంది రాజీనామా చేసి బయటకొచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తే కమ్యూనిస్టులతో కలిసి రెండుసార్లు అంబేద్కర్ ను ఓడించింది. డూప్లికేట్ గాంధీ కుటుంబ సభ్యులైన నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీలకు భారతరత్న ఇచ్చుకుంది. కానీ అంబేద్కర్ మహాశయుడికి ఇవ్వకుండా, ఆయనను ఓడించిన కజ్రోల్కర్‌కు పద్మభూషణ్ అవార్డు ఇచ్చి తీవ్రమైన మానసిక క్షోభకు గురి చేసింది. దళితుడిగా పుట్టడమే పాపమైందనే బాధతో బౌద్ధ మతాన్ని స్వీకరించేలా చేసింది. కాంగ్రెస్ పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఉంచేందుకు కూడా నిరాకరించింది. ఎందుకంటే అంబేద్కర్ కు పేరొస్తది, భావితరాలు ఆయననే స్మరించుకుంటే డూప్లికేట్ గాంధీ కుటుంబ చరిత్ర తెరమరుగైపోతుందనే భయంతోనే కాంగ్రెస్ ఇదంతా చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కాంగ్రెస్ చేసిన ద్రోహం...కాంగ్రెస్ పాలనలోనే ఎస్సీ, ఎస్టీలపై అనేక అఘాయిత్యాలు జరిగాయి. అంబేద్కర్ రిజర్వేషన్లను ప్రతిపాదిస్తే ఇది సరికాదని నెహ్రూ అన్నాడు. విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమిషన్ చేసిన సిఫార్సులను ఆమోదించుండా బీసీలను అవమానించింది. 'రిజర్వేషన్లు సమాజాన్ని అస్తవ్యస్తం చేస్తాయని చెప్పడమే కాకుండా లోక్ సభలో ఈ రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ తిరస్కరించారు. ఓబీసీ రిజర్వేషన్లను ప్రతిపాదించిన కాకా కలేల్కర్ కమిషన్ సిఫార్సులను కాంగ్రెస్ తిరస్కరించింది. ఆశ్చర్యమేందంటే రిజర్వేషన్లను వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు మతపరమైన రిజర్వేషన్లు కల్పించేందుకు కుట్రలు చేసింది. మైనారిటీ సంతుష్టీకరణ కోసం మైనారిటీ విద్యా సంస్థలకు అనేక మినహాయింపులిచ్చింది. మైనారిటీ విద్యా సంస్థల్లో అందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను నిషేధించింది. అంబేద్కర్ కు భారతరత్న అవార్డు వచ్చేలా చేసిన పార్టీ బీజేపీ. అంబేద్కర్ జయంతి రోజు రాష్ట్రీయ సమరసత దినంగా ప్రకటించి 120 దేశాల్లో జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నాం. పంచతీర్థాలను అభివృద్ధి చేసినం. పార్లమెంటులో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసినం. సుప్రీంకోర్టు, న్యాయమంత్రిత్వ శాఖలో విగ్రహం ఏర్పాటు చేసినం. నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించినం. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ నారీ శక్తి వందన్ బిల్లును ప్రవేశపెట్టినం. ఆర్టికల్ 370ని రద్దు చేసినం. జాతీయ బీసీ కమిషన్ కి రాజ్యాంగ బద్ధత కల్పించినం. దళిత, ఆదివాసీలకు రాష్ట్రపతిగా చేసినం. 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు కేబినెట్ లో చోటు కల్పించినం. ఏటా 1.25 లక్షల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నం. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ ఆయన అడుగు జాడల్లో నడుస్తున్న ఏకైక పార్టీ కూడా బిజెపి అని వివరించారు..ఈ కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, మానేరు అనంతరెడ్డి, దేవేందర్ రావు, అడవి కుమార్, డాక్టర్ గంగాధర్, రాజేందర్ రెడ్డి, సోమిడి వేణు, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీలో "పోషణ్ పక్వాడ"

*కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:*

పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఐ.సి.డి.ఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని లక్ష్మీ నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ పోషణ పక్వాడ కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలు వయసుకు తగిన బరువు, బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలియజేశారు. పిల్లలకు ప్రతి రోజు ఇవ్వవలసిన ఆహారం గురించి వివరించారు. లోపపోషణ ఉన్న పిల్లలను న్యూట్రిషన్ రీ హాబిటేషన్ సెంటర్ లో చేర్పించాలని తెలిపారు. అక్కడ అన్ని సౌకర్యాల కల్పించడంతోపాటు పోషకాహారం అందజేస్తారని, పిల్లలు మామూలు బరువుకి రావడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. గర్భిణీలు సాధారణ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు శిశువులకు ముర్రుపాలు తాగించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రీస్కూల్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ సతీష్, స్వప్న, ప్రియాంక, విజయ, స్వప్న, అంజలి, అంగన్వాడి టీచర్ మెంగని పద్మ, విజయ, సమైక్య సంఘాల సభ్యులు, పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## పరీక్షల నిర్వహణకు సహకరించం

**డిగ్రీ కళాశాల యాజమాన్యాల సంఘం అల్టిమేటం**

*కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:*

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో త్వరలో జరగనున్న సెమిస్టర్ పరీక్షలకు సహకరించేది లేదని ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య సంఘం తేల్చి చెప్పింది. ఈ మేరకు సోమవారం యూనివర్సిటీ ఉన్నతాధికారులుతో పాటు పరీక్షల నియంత్రణ అధికారికి లేఖను



సమర్పించింది. మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం విడుదల చేయాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదలపై స్పష్టత ఇస్తే తప్ప పరీక్షలు నిర్వహించబోమని తేల్చి చెప్పారు. బకాయిలు విడుదల కాక కళాశాల నిర్వహణ భారంగా మారిందన్నారు. అధ్యాపకుల వేతనాలు చెల్లించలేక పోతున్నామని చెప్పారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయించే విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే దిశగా తప్పనిసరి పరిస్థితుల్లో పరీక్షల బహిష్కరణ నిర్ణయాన్ని రాష్ట్ర శాఖ తీసుకుందన్నారు. రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సుప్మా పరిధిలోని కళాశాలలు పరీక్ష ఫీజులు చెల్లించవని నిర్వహణకు సహకరించమని సుప్మ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కార్యదర్శి శ్రీపాద నరేష్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, వేణు, ఇంద్రసేనారెడ్డి, రవీందర్, శశాంక్, శ్రీనివాస్, రాజేందర్, కొలనూరు శేఖర్ రెడ్డి, గూగ్గిల జగన్ గౌడ్, భూమేష్ ,వేణు కుమార్, తదితరులు పాల్గొన్నారు....

## ఉచిత శిక్షణ కు దరఖాస్తుల ఆహ్వానం...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

ఎస్బిఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ తిమ్మాపూర్ నందు మే 5 నుండి వస్త్ర చిత్ర కళా ఉద్యమి మగ్గం వర్క్ మహిళలకు 31 రోజులు మే 8 నుండి ఉమేన్స్ గార్మెంట్స్ టైలరింగ్ మహిళలకు 31 రోజులు ఉచిత శిక్షణ ప్రారంభం అవుతుందని సంస్థ డైరెక్టర్ డి. సంపత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి కలిగిన గ్రామీణ మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రామీణ మహిళలు 18 సంవత్సరాలనుండి 45 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, దరఖాస్తు తో పాటుగా ఎస్ ఎస్ సి మెమో, తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ 5 ఫోటోలు జత చేసి మే 4 న కార్యాలయం లో సమర్పించగలరు. ఇతర వివరాల కోసం ఈ ఫోన్ నంబర్స్ 9849411002,7981151653 సంప్రదించాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత...

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

మండలంలోని రామకృష్ణకాలనీ గ్రామానికి చెందిన బేడ బుడగ జంగం కళ్లెం పవన్ ఇటీవల మృతి చెందగా రామ కృష్ణ కాలనీ గ్రామానికి చెందిన రెడ్డి సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు దావు సంపత్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబం సభ్యులకు 50, కేజి ల బియ్యం తో పాటుగా 5000 రూపాయలను అందించారు. అంతకు ముందు అస్పత్రి ఖర్చులకు గాను 5000 రూ. ఇచ్చినట్లు తెలిపారు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బేడ బుడగ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సర్కారు ఆధేశాలు బేఖాతర్..

## మొన్న దవాఖాన సీజ్ చేసింద్రు.. నేడు తెరిసింద్రు..

### (సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల గోల్‌మాల్..)

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ప్రైవేట్ కార్పోరేట్ ఆసుపత్రి ముసుగులో కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని సప్తగిరి హాస్పిటల్ రాష్ట్ర వైద్యశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఇప్పటికే పలుమార్లు అనేక అవకతవకలకు, అక్రమాలకు పాల్పడింద్రు. లింగానిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చేయడమే కాకుండా వారు చేసిన పలు ఆపరేషన్లలో అనేక మంది రోగులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు, ఆసుపత్రి ముందు దర్నాలు జరిగిన సంఘటనలు కోకొల్లాలు. ఇవి ఇలా ఉండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు వర్గాల కోసం, ఆర్థికంగా చితికిపోయిన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఇస్తున్న ఆర్థిక సదుపాయం, ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్‌ఎఫ్) చెక్కుల కింద ఈ ఆసుపత్రి యాజమాన్యం తప్పుడు కేషీట్లు, తప్పుడు వైద్యానికి సంబంధించిన బిల్లులతో దరఖాస్తులు చేసి, కోట్లాది రూపాయలు కొల్లగుట్టిన సంఘటనలో రాష్ట్రంలోని 28 ఆసుపత్రిలలో జమ్మికుంటకు చెందిన సప్తగిరి ఆసుపత్రి ఒకటి. ఈ ఆసుపత్రిపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, సిఐడి అధికారులు పలుమార్లు విచారణ జరిపి, ఆధారాలు గుర్తించి, ప్రభుత్వానికి సమర్పించడంతో రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ ఆసుపత్రికి నోటీసులు జారీ చేసి, ఆసుపత్రి లైసెన్స్ రద్దు చేసి మూడు రోజుల క్రితమే షెటర్లు సీజ్ చేసారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికి ఆసుపత్రి వైద్యులు జిల్లా వైద్యశాఖ అధికారులతో కుమ్మక్కై సోమవారం యదావిధిగా ఆసుపత్రిని తెరిచి, వారి విధులను కొనసాగించారు. జరిగిన సంఘటనపై ప్రభాతవార్త అందుబాటులో ఉన్న డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో చందు దృష్టికి తీసుకెళ్లగా పొంతన లేని సమాదానాలు ఇచ్చారు.

**అటు వక్క సప్తగిరి ఆసుపత్రి.. ఇటు వక్క సప్తగిరి దంత వైద్యశాల..**

జిల్లా వైద్యశాఖ అధికారులు ద్వంద వైఖరితో ఒకే ప్రాంగణంలో ఉన్న సప్తగిరి హాస్పిటల్, సప్తగిరి దంత వైద్యశాఖ ఈ రెండు ఒకే ప్రాంగణంలో అనేక సంవత్సరాలుగా నలుగురు వైద్యులతో నడుస్తున్నది. సప్తగిరి ఆసుపత్రి పేరున సిఎంఆర్ చెక్కులపై అవకతవకలకు పాల్పడడంతో రాష్ట్ర వైద్యశాఖ డైరెక్టర్ అసుపత్రి గుర్తింపును రద్దు చేస్తూ, నోటీసులు జారీ చేసారు. నాలుగు రోజులకు వచ్చి, డిప్యూటి డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ చందు, ఆయన సిబ్బంది ఆసుపత్రి షెట్టర్లను సీజ్ చేసారు. ఆసుపత్రి యాజమాన్యం అంతటితో ఆగకుండా అవకతవకలు చేయడంలో ఆరితేరిన వారు కావడంతో, సప్తగిరి ఆసుపత్రి బోర్డుకు నల్లకవర్ అతికించి, సప్తగిరి దంతవైద్య శాఖ పేరుతో యాదావిధిగా నలుగురు వైద్యులు తమ వైద్యసేవలు అందిస్తున్నారు. జిల్లా డిఎంఅండ్‌హెచ్‌వో అధికారుల దృష్టిలో.. వడ్లు వేరు.. బియ్యం వేరు.. అన్న దృష్టితో చూసారే తప్ప.. వడ్లకు పుట్టిన బిడ్డలే బియ్యపు గింజలన్న విషయం జిల్లా వైద్యాధికారులు గుర్తించకపోవడం ఇక్కడ గమనార్హం. వారికి ఉన్న లోపాయికారి ఒప్పందంతో దంతవైద్యశాఖ పేరున మానవ శరీరంలో వచ్చే అన్ని రోగాలకు అసుపత్రిలో డబ్బులు తీసుకుని వైద్యం అందిస్తున్నారు. ఈ ఆసుపత్రి సంఘటన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా వైద్యాదికారులు ఏ క్షణంలోనైన ఎప్పుడైన వచ్చి రోగులను అడిగి తెలుసుకుని, ఆసుపత్రి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న తహశీల్దార్ రమేష్ బాబు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ మానేరు వాగులో అక్రమంగా



ఇసుకను నింపుకున్న నాలుగు ట్రాక్టర్లను సోమవారం జమ్మికుంట మండల తహశీల్దార్ రమేష్ బాబు పట్టుకున్నారు. మండలంలోని విలాసాగర్ మానేరు వాగును రెవెన్యూ అధికారులు సోమవారం సందర్శించారు. ఆ క్రమంలో మానేరు వాగులో అక్రమంగా నాలుగు ట్రాక్టర్లలో ఇసుకను నింపుకొని రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు తహశీల్దార్ రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## రేపటి నుండి రాజీవ్ యువ వికాసం ఇంటర్వ్యూలు

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ బి. వినోద్ కుమార్ ఆదేశానుసారము రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా ఈనెల 23, 24 రోజులలో ఉదయం 10 గంటల నుండి స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అన్ని గ్రామాలు, అన్ని కులాల వారిగా ఇంటర్వ్యూలు మండల కమిటి, బ్యాంకు మేనేజర్ ఎస్‌బిఐ అండ్ యుబిఐ ఆధ్వర్యంలో నిర్వహించబడునని ఎంపిడివో తెలిపారు. కావున రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు తదితర సర్టిఫికేట్లు అందుబాటులో ఉంచుకోని ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు.

## బి ఆర్ ఎస్ పార్టీ చేలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరాణ

వీర్నపల్లి ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన బీఆర్‌ఎస్ పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించనున్న మహాసభకు మండలం నుండి భారీ సంఖ్యలో రైతులు,మహిళలు,బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అన్ని వర్గాల ప్రజలు తెలంగాణ ఉద్యమ నాయకులు తెలంగాణ సాధకుడు కేసీఆర్ బి ఆర్ ఎస్ పార్టీ అభిమానులు అధికసంఖ్యలో తరలి రావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం జవహర్ లాల్ నాయక్ తండా గ్రామంలో వాల్ పోస్టర్ ను స్థానికులతో కలిసి ఆవిష్కరించిన మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మడుగుల మల్లేశం, గొర్రె కరుణ రంజిత్ కుమార్, చాంద్ పాషా, గుగులోతు సురేష్ నాయక్, ఆనందం, రాజు,మాజి సర్పంచ్ శ్రీనివాస్, అజ్మీరానవీన్ తదితరులు ఉన్నారు

## నేడు హుండీ లెక్కింపు...

### -- ఆలయ కమిటి చైర్మన్ ఇంగిలే రామారావు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నేడు (మంగళవారం) హుండీ లెక్కింపు చేస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ ఇంగిలే రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సర శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాల



సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను మంగళవారం రోజున ఉదయం 9 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల భక్తులు ఎవరైనా మంగళవారం ఉదయం 9 గంటల లోపు డ్రెస్ కోడ్ లుంగీ, బనియన్ తో హుండీ లెక్కింపుకు హాజరు కావాలని ఆయన తెలిపారు.

# హుజూరాబాద వార్త



## ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### -- ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కేటి సంజీవ రెడ్డి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఉద్యమకారులకు మేనిఫెస్టోలో పెట్టిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల పోస్ట్ ఆఫీస్



కార్యాలయం వద్ద పోస్ట్ కార్డు ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రికి ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని 100 పోస్ట్ కార్డులు పంపారు. ఈ సందర్భంగా టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఉద్యమాలకు స్థానం కల్పించి గౌరవించిందని, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే అమలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఉద్యమకారులకు ప్రభుత్వంపై నమ్మకం ఉందని వెంటనే హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగం కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, మండల అధ్యక్షులు రావుల రాజబాబు, నాయకులు ఆరే రమేష్ రెడ్డి, టఫ్ నాయకులు పెద్ది కుమార్, వీరారెడ్డి, రాజీరు, సమ్మయ్య, రాజేందర్, రాజయ్య, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, బిక్షపతి, శివ, దిలీప్, సుమన్, అజయ్, శ్రీకాంత్, రాజు, గణేష్, టఫ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మికుంట బాలికల ఉన్నత పాఠశాలలో ట్వినింగ్ ప్రోగ్రాం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం జమ్మికుంట మండలంలోని ఐదు ప్రాథమికోన్నత పాఠశాలల స్కూల్ ట్వినింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలంలోని యుపిఎస్ మాచనపల్లి, ధర్మారం, శాయంపేట, సైదాబాద్ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ఉపన్యాసాలు, ఏకపత్రాభినయాలు, పాటల పోటీలు, ఆటల పోటీలు ఏర్పాటు చేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. హేమలత ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... పాఠశాలల మధ్య ఇలాంటి స్కూల్ ట్విన్నింగ్ ప్రోగ్రాం ఒక చక్కటి వినూత్న కార్యక్రమం అని అన్నారు. ఈ విధంగా అన్ని పాఠశాలలు ఒకచోట చేరి వారి పాఠశాలలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాల గురించి పరస్పరం పంచుకోవడం ద్వారా అన్ని పాఠశాలలో మంచి విద్యాబోధన జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం డి. సుధాకర్, ఇతర పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ్, లింగయ్య, సుచరిత, తిరుపతి, సిఆర్‌పి లు సురేష్, శ్రీనివాస్, నాగరాజు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి ఆర్ వో ఆర్ చట్టం ద్వారా రైతుల భూములకు పరిష్కారం

-పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
-ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్ తప్పనిసరిగా ఉండాలి
-పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష

ప్రభాతవార్త-ఎలిగేడు:





ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం ఎలిగేడు రైతు వేదికలో భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టంపై జాయింట్ కలెక్టర్ దాసరి వేణుతో కలిసి అవగాహన సదస్సులో పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న భూముల పరిష్కారానికి భూభారతి చట్టం ద్వారా పరిష్కారం సులభం అయ్యింది అన్నారు ప్రజల భూముల పరిష్కారంలో ధరణిలో కొన్ని ఆప్షన్లు లేకపోవడం వల్ల మేము కూడా పరిష్కరించలేకపోయాం అన్నారు నూతన భూభారతి ఆర్ఓఆర్ చట్టం ద్వారా ఆర్డిఓ లకు ఎమ్మార్వోలకు భూముల పరిష్కారానికి ప్రభుత్వం అధికారం ఇచ్చింది అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం కలెక్టర్ ప్రత్యేక నిధుల ద్వారా చేపడుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు లాలపల్లి ఎలిగేడు సుల్తాన్పూర్ నర్సాపూర్ పాఠశాలల్లో జరుగుతున్న పనులను పరిశీలించారు ఎలిగేడు నర్సాపూర్ గ్రామాల్లో ఫ్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు జిల్లా కలెక్టర్ పరిశీలించి ప్రతి ధాన్యం కొ నుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు ఏర్పాటు చేయాలన్నారు భారత హార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలన్నారు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు లాలపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీలకు సౌకర్యాలు కల్పిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు కూలీల నమోదు ఆన్లైన్ చేసి డబ్బులు కూలీల ఖాతాల్లో వెంటనే జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు కలెక్టర్ వెంట పౌరసరఫరాల అధికారి రాజేందర్ డిఎం శ్రీకాంత్ ఎంపీడీవో భాస్కరరావు తహసీల్దార్ బషీరుద్దీన్ ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి ఏవో ఉమాపతి ఏపీఎం సుధాకర్ ఎంపీ ఓ కిరణ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి సుల్తాన్పూర్ మాజీ సర్పంచ్ హర్షణ పెళ్లి వెంకటేశ్వరరావు ఎలిగేడు మాజీ ఉపసర్పంచి కోరుకంటి వెంకటేశ్వరరావు ల తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఎలాంటి కోతలకు తావులేకుండా పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు

-ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
-జనగామలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఎలాంటి కోత విధించకుండా వడ్ల కొనుగోలుకు పకడ్బందీగా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. జనగామ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఎంతో ప్రోత్సహిస్తుందని, దీంతో రైతులకు మరింత గౌరవం పెరిగిందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి అవినీతి వ్యవహారాలు జరగకుండా ఎప్పటికప్పుడు తాను దేగ కళ్ళతో పర్యవేక్షణ చేస్తానని చెప్పారు. గత బిఆర్ఎస్ పాలనలో కటింగ్‌ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండిరచిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కోతల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడ్డారో ప్రజలందరికీ తెలుసునని అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. సెంటర్లలో ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చుని, 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాల వల్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లి విరుస్తోందని చెప్పారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని అన్నారు. గత సీజన్‌లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు



1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క రామగుండం నియోజకవర్గంలోనే అత్యధికంగా బోనస్‌ను రైతులు పొందారని చెప్పారు. నియోజక వర్గంలో జనగామ రైతులు ఎక్కువగా ప్రయోజనం పొందారని తెలిపారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తాజా మాజీ కార్పోరేటర్లు తదితరులు ఉన్నారు.

# ఎల్లమ్మ తల్లికి జలాభిషేకం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండలంలోని గంగారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ కొలుపులో భాగంగా రెండవ రోజు సోమవారం రేణుక ఎల్లమ్మ తల్లికి జలాభిషేకం నిర్వహించారు. మహిళలు మంగళ హారతిల తో గౌడ్ అన్నలు సాంప్రదాయ దుస్తులు ధరించి బిందెలతో వంబాల పూజార్ల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి రేణుక ఎల్లమ్మ తల్లికి జలాభిషేకం నిర్వహించారు.అనంతరం ఇండ్లు జోగు ఎత్తట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు మేడి అశోక్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ కొలుపు ఆదివారంతో ప్రారంభమై మంగళవారం రోజున రేణుక ఎల్లమ్మ బోనాలతో ముగుస్తుందని అన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లికి జలాభిషేక కార్యక్రమం నిర్వహించామని రేపు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు రేణుక ఎల్లమ్మ బోనాల కార్యక్రమం ఉంటుందని మండల ప్రజలు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో బోనాల కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు మేడి అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు పెరుమండ్ల కనకయ్య, తాళ్ల పెళ్లి శ్రీనివాస్, మేడి తిరుపతి, మేడి శ్రీనివాస్, ఏరుకొండ శ్రీనివాస్, మేడి రాయ మల్లు, మేడి సతీష్, గర్వందుల భూమయ్య, పాలకుర్తి పరశురాములుగౌడ్, వీరగోని రమేష్ గౌడ్, కొక్కిస దేవేందర్ గౌడ్, మేడి రాజయ్య, ముంజాల శ్రీనివాస్, మేడి దేవేందర్, పూజారులు ఏరుకుండా సమ్మయ్య ఏరుకొండ కొమురయ్య, గౌడ కులస్తులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమినార్

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని శారద నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఒక రోజు సెమినార్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహాత్మ జ్యోతి రావు పూలే మహిళ డిగ్రీ కళాశాల పెద్దపల్లి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వనజ ప్రధాన వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రో ల్ ఆఫ్ ఇంగ్లీష్ ఇన్ గ్లోబల్ కమ్యూనికేషన్ అనే అంశం మీద డాక్టర్ వనజ విద్యార్థులకు సమాచారాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె కిషన్ ఓజా అధ్యక్షత వహించగా, కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగాకళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆంగ్ల భాష ప్రాధాన్యాన్ని, ప్రపంచ వ్యాప్తంగా ఆంగ్లభాషకు ఉన్న గుర్తింపును వివరిస్తూ విద్యార్థులు ఆంగ్ల భాష పట్ల పట్టు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగపు అధిపతి డాక్టర్ జి.సుబ్బా రావు, డాక్టర్ సురేష్, ఉషారాణి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## ఆల్ఫోర్స్ లో యూకేజీ విద్యార్థులకు పట్టాలు

-విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి
-ఆల్ఫోర్స్‌ల అధినేత నరేందర్ రెడ్డి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చి దిద్దితేనే అనుకున్నది సాధిస్తారని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. పాఠశాలలో సోమవారం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిష్ణాతులైన అధ్యాపకులచే నిత్య శిక్షణతో విద్యార్థులకు తర్ఫీదునిస్తున్నామని దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం కార్పొరేట్ స్థాయి విద్యార్థులతో పోటీ పడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. యూకేజీ విద్యార్థులు ఇంగ్లీష్ భాష పై పట్టు సాధిస్తూ ఎంతో అద్భుతంగా మాట్లాడుతున్నారని అభినందించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన కొలుముల దామోదర్ ఫౌండేషన్

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కమ్మ కొమురయ్య కుమారుడు కమ్మ తిరుపతి కరీంనగర్ మెడికేవర్ హాస్పిటల్ ట్రీట్మెంట్ కొరకు 10,000/ రూపాయలు అబ్బాపూర్ గ్రామ ఫౌండేషన్ సభ్యులు కొమ్ము రాజేశం ఆ కుటుంబానికి అందించడం జరిగింది.అబ్బాపూర్ గ్రామ ప్రజలు దామోదర్ సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్ము రాజేశం,జక్కనీ మల్లేశం, పెద్దిరెడ్డి కృష్ణ రెడ్డి,కత్తెర్ల కొమురయ్య, జన్నారపు శ్రీనివాస్,కనకం జలపతి,ఖైరి బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని టిడిపి అనుబంధ టిఎన్‌టియుసి కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు, పార్లమెంట్ మేనేజర్ ముహమ్మద్ అలిష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథి వేజెండ్ల కిషోర్ బాబు హాజరై కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిగంటి దామోదర్ రెడ్డి, భాస్కర్ చారి, రాజు, బెక్కం వీరేందర్, బాణమ్మ, నా రెడ్డి స్వరాజ్యం, పెగడపల్లి రాజనర్సు, మాటేటి లక్ష్మి ్మ, కళావతి తదితరులున్నారు.



# సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్

చొప్పదండి ప్రభాతవార్త

,గ్రామాల్లో సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకుసోమవారం మండల పరిధిలోనిరుక్మాపూర్ గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ మహాసభ నిర్వహించారుఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిపిఐ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అందులో భాగంగానే ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కేంద్రంలో,రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న వారిని హామీలను అమలు పరుచాలని సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని కలిగించాలని అన్నారు.సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందని,మార్క్సిజం లెనినిజం సిద్ధాంతాలతో సమ సమాజ స్థాపనే లక్ష్యంగా దోపిడీ లేని సమాజం కోసం అంతరాలు లేని వ్యవస్థ కోసం దేశంలోనే మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ పార్టీ అని నాటి నుండి నేటి వరకు కార్మిక, కర్షకుల సమస్యలతో పాటు దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతూ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం పోరాడుతున్న ఏకైక పార్టీ అని అన్నారు.దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పక్కన పెట్టి, ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి కేవలం కార్పొరేట్ బహుళజాతి సంస్థలకు



సంపన్న వర్గాలకు అనుకూల నిర్ణయాలు చేస్తూ దేశ సంపదను కొళ్లగొడుతూ కాలయాపన చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయడంలో ఆలస్యం అవుతుందని, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన, పెన్షన్స్ పెంపు, రైతుల ఋణమాఫీ తదితర హామీలను వెంటనే నెర వేర్చాలని లేకుంటే ప్రజా ఉద్యమాలు తప్పవని సృజన్ కుమార్ హెచ్చ రించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్, మండల నాయకులు లంక అజయ్,శ్రీనివాస్ పవన్, సిద్దార్థ్, రాజయ్య, కనుకవంశీ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు గులాబీ దండు తరలిరావాలి

మల్యాల, ప్రభాతవార్త

ఈనెల 27న వరంగల్ లో జరగనున్న బి ఆర్ ఎస్ రజతో త్స వ సభకు మహా కుంభమేళా తలపించే విధంగా గులాబీ దండు తరలి రావాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ విజ్ఞప్తి చేశారు, సోమవారం మల్యాల మండల కేంద్రంలోఏర్పాటుచేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడారు, మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా 16 నెలల కాలంలో రైతులు ,కార్మికులు, సామాన్య ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు సబండ వర్గాల ను కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన విమర్శించారు, ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని అన్నారు, బి ఆర్ ఎస్ రజతోత్సవ సభకు బయలుదేరేముందు గ్రామాల్లో గులాబీ జెండాను ఆవిష్కరించి భారీ ఎత్తున ప్రజలతో తరలిరావాలనిఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు, కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ ,మాజీ జెడ్పిటిసి రామ్ మోహన్ రావు, సింగల్ విండో చైర్మన్ సాగర్ రావు,



మధుసూదన్ రావు, ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, నాయకులు గడ్డం రాజేశ్వర్రెడ్డి, మిట్టపల్లి దశరథం, అరుణ్, మాజీ ఎంపిటిసి బెజ్జంకి చిన్న దుర్గయ్య, లంబాడి పల్లి మల్లారెడ్డి, లక్ష్మణ్ ,బుచ్చయ్య, తిరుపతి గౌడ్ , సామల దేవరాజం, శ్రీనివాస్ గౌడ్, అనిల్ గౌడ్, అశోక్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు,

# విద్యా రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గుర్తింపు

చొప్పదండి ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి ప్రత్యేక గుర్తింపును ఇస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 3.25 కోట్లతో నిర్మించనున్న అదనపు తరగతి గదులు ప్రయోగశాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు విద్యను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతోనే విద్యా శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు గత పాలకులు విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారని అన్నారు విద్యార్థులకు కడుపునిండా నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండి మెస్ ఛార్జీలను రెండింతలు పెంచిందని అన్నారు విద్యార్థులు కడుపునిండా



నాణ్యమైన భోజనాన్ని చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ మండల తహసిల్దార్ నవీన్ కుమార్ కస్తూరిబాప్రిన్సిపాల్ భార్గవి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ చొప్పదండి కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టె అశోక్ మాజీ పట్టణ శాఖ అధ్యక్షులు తిరుపతి గౌడ్ మాజీ ఎంపీటీసీ ముద్దసాని రంగన్న జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పురం రాజేశం పలువురు కాంగ్రెస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా పదవి విరమణ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త

,మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నీ ప్రాథమికపాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించినా బుష్పంద్రమణి పదవి విరమణ సన్మాన మహోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ చొప్పదండి ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ స్కూల్ కాంప్లెక్స్ రుక్మాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసునూరి శ్రీధర్ రుక్మాపూర్ మాజీ సర్పంచ్ శ్రీ కర్ర శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ శ్రీ ముద్దసాని రంగన్న శ్రీనివాసరావు రాజయ్య దామోదర్ రంగోజు శ్రీనివాస్ జ్యోతి యశోద పుష్పలత ఇందిరా సముద్రాల అంజయ్య శ్రీ వాణి శారదా మేడం సురేందర్ సార్ మల్లికార్జున్ ఉమాదేవి మేడం శాంతి కిరణ్ హరిచరణ్ శ్రీనివాసరెడ్డి



వేణు సాయన్న తదితరులు పాల్గొన్నారు మండల విద్యాధికారి దీక్షితుల శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీమతి కుంబాల రుచేంద్రమని అంకితభావంతో చురుకుగా 36 సంవత్సరముల విద్యా బోధనను విజయవంతంగా నెరవేర్చారని కొనియాడారు శాంతి స్వభావముతో క్రమశిక్షణతో కూడిన విద్యా బోధన అందించి ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిఆర్పిలు విద్యార్థులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త

# మల్యాలలోమంత్రి పొన్నం వివాహ దినోత్సవ వేడుకలు

మల్యాల, ప్రభాతవార్త

రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంజుల వివాహ దినోత్సవ వేడుకలను సోమవారం మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల గౌడ సంఘం అధ్యక్షులు మంద నాంపల్లి గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ దారం ఆది రెడ్డి, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, నల్లపు మల్లేశం, ఇమామ్, మారుతి తదితరులు పాల్గొన్నారు



# హనుమాన్ చిన్నజయంతి ముడుపుల ఆదాయం లెక్కింపు

మల్యాల, ప్రభాత వార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 11 నుండి 13 వరకు జరిగిన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాల సందర్భంగా దీక్ష స్వాములు కట్టిన ముడుపులను సోమవారం ఆలయ ఈవో శ్రీకాంత్ రావు ఆధ్వర్యంలో లిఖించారు, ఈ సందర్భంగా రూ, 1లక్ష 65 వేల 409 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు, కార్యక్రమంలో ఎండోమెంట్ డివిజన్ పరిశీలకులు రాజమోళి, కొండగట్టు ఆలయ సూపరింటెంట్ సునీల్ కుమార్, చంద్రశేఖర్, హరిహరనాథ్ ,ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి చేయూత

చొప్పదండి ప్రభాతవార్త



మండలపరిధిలోనిరాగంపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దీకొండ రంజిత్ హఠాత్తుగా గుండెపోటుతో మరణించడం తో చేయూతను అందించారు . గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి 25 కిలోల రైస్ బ్యాగ్ అందజేశారు ఈ సందర్భంగా అతన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కవి గాయకులు గసికంటి కుమార్, మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దీకొండ సాగర్, మరియు సుద్దాల సాగర్, దీకొండ విద్యాసాగర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పౌరసత్వం కేసులో రూ.30లక్షల జరిమానా చెల్లించిన మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని

వేములవాడ, ప్రభాతవార్త.



పౌరసత్వం కేసులో వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు రూ.30లక్షల జరిమానా చెల్లించారు. మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పౌరసత్వంపై గత దశాబ్ద కాలంగా ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్న న్యాయ పోరాటంలో ఇటీవల విజయం సాధించిన విషయం విధితమే. ఈ కేసులో హైకోర్టు చెన్నమనేని రమేష్ బాబుకు 30లక్షలు జరిమానా విధించింది. హైకోర్టు తీర్పు మేరకు సోమవారం హైకోర్టు అడ్వకేట్‌లు రోహిత్ రావుల సమక్షంలో ఆది శ్రీనివాస్‌కు 25లక్షల జరిమానా అందజేశారు. కాగా ఈ కేసును ఆది శ్రీనివాస్ తరుపున సీనియర్ కౌన్సెల్ వి.రవికిరణ్ రావు, వి.రోహిత్ రావు వాధనలు వినిపించారు. డిసెంబర్ 9, 2024న మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ వ్యతిరేకంగా ఈ కేసులో హైకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదని, జర్మన్ పౌరుడని తేల్చి చెప్పింది. తప్పుడు పత్రాలతో అధికారులు, న్యాయస్థానాలను 15 ఏల్ల పాటు తప్పుదోవ పట్టించారని ఆయనపై ఆగ్రహం సైతం వ్యక్తం చేసింది. చెన్నమనేని భారత పౌరసతా ంవన్ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిం చింది. ఈ సందర్భంగా చెన్నమనేని రమేష్ బాబుకు హైకోర్టు 30లక్షల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. 30లక్షల్లో పిటిషనర్ ఆది శ్రీనివాస్‌కు 25లక్షల రూపాయలు, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీకి 5లక్షలు చెల్లించాలని ఆదేశించింది. 2009లో మొదటి సారి వేములవాడ ఎమ్మెల్యేగా విజయం సాధించిన చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదని, గత 15 ఏళ్లుగా న్యాయ పోరాటం చేయగా, 2019లో చెన్నమనేని భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్రం నోటిఫికేషన్ ఇచ్చింది. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పైన హైకోర్టును చెన్నమనేని ఆశ్రయించారు. ఈ ఫిటిషన్‌పైన ఐదేళ్ల పాటు విచారణ జరిగిన అనంతరం జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి తీర్పు వెల్లడించారు. ఏకంగా కోర్టులో 30లక్షలు చెల్లించాలని తీర్పు ఇచ్చిన కేసులు చరిత్రలో లేవంటూ న్యాయవర్గాలు పేర్కొన్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 4 సార్లు మోసం చేసిన చెన్నమనేని రమేష్‌బాబుపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఇప్పటికే డిజిపికి ఫిర్యాదు చేశానని తెలిపారు. వేములవాడ ప్రజలకు చెన్నమనేని రమేష్‌బాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 2009 నుంచి 2023 వరకు అతను ఎమ్మెల్యే కాదని గెజిట్ నోట్ విడుదల చేయాలని, మాజీ ఎమ్మెల్యే కూడా కాకుండా అతనికి ప్రభుత్వం నుంచి ఎలాంటి బెనిఫిట్స్ రాకుండా చూడాలని అన్నారు. ఈ కేసును వాధించిన సీనియర్ కౌన్సెల్ వి.రవి కిరణ్ రావు, రోహిత్ రావులకు ధన్యవాదాలు తెలిపారు.

# వేములవాడ వార్త

## రాజీవ్ యువ వికాసం పథకానికి ఇంటర్వ్యూ

చందుర్తి ఏప్రిల్ 21 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న వారికి చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సోమ వారం ఇంటర్వ్యూలు నిర్వహించారు, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు, చందుర్తి, రామన్నపేట గ్రామాలకు చెందిన వారికి ఇంటర్వ్యూ నిర్వహించారు, చందుర్తిలో 218 మంది దరఖాస్తు చేసుకోగా 177 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు, అలాగే రామన్నపేటలో 52 మంది దరఖాస్తు చేసుకోగా 43 ఇంటర్వ్యూలకు హాజరయ్యారు, వివిధ పథకాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఆ పథకానికి సంబంధించి నైపుణ్యం పై ఇంటర్వ్యూ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో ప్రదీప్, రుద్రంగి,మల్యాల యూనియన్ బ్యాంక్ అధికారులు, ఐకేపీ ఏపీఎం రజిత , డిప్యూటీ తాహసిల్దార్ శ్రీలత మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

**-హాజరుకానున్న ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్**

**-ఏర్పాట్లను పరిశీలించిన తహసీల్దార్ శ్రీనివాస్**

చందుర్తి ఏప్రిల్ 21 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంపై ప్రభుత్వం మండల కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండగా,రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై మంగళవారం చందుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు మండల తహసీల్దార్ సిహెచ్, శ్రీనివాస్ తెలిపారు.ఈ అవగాహన సదస్సుకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరవుతున్నట్లు తెలిపారు, ఈ సదస్సుకు మండలానికి చెందిన రైతులు, రైతు నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పక్షాల నాయకులు, పెద్ద ప్రజలు హాజరై అవగాహన సదస్సును విజయవంతం చేయాలని తహసీల్దార్ కోరారు. ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నిటికీ భూ భారతి చట్టంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు, రైతుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టం వచ్చిం దన్నారు. భూ సమస్యలతో ఇబ్బంది పడేవారు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని



భూములపై తమ హక్కులను పొందాలన్నారు, భూ భారతి చట్టం విషయంలో రైతులకు ఏమైనా అనుమానాలు ఉంటే అవగాహన సదస్సుకు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని తాసిల్దార్ కోరారు, భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సోమవారం సాయంత్రం తాసిల్దార్ శ్రీనివాస్,ఆర్ ఐ లు శ్రీనివాస్ , మహేందర్, జూనియర్ అసిస్టెంట్ కార్తీక్, కార్యాలయ సిబ్బంది పరిశీలించారు.

## చల్మెడ పరామర్శ

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం రాజన్న గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మామిండ్ల శ్రీనివాస్ ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా, బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మి నర్సింహ రావు పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు మల్లేశం, గంగాధర్, వంశీకృష్ణ తదితరులున్నారు.

## రాజన్న క్షేత్రం... భక్త జన సంద్రం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్ని నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 5గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ప్రారంభానికి సిద్ధమైన విద్యార్థుల డైనింగ్ హాల్

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి అన్ని వసతులతో కూడిన డైనింగ్ హాల్ ప్రారంభానికి సిద్ధమయింది కూలిపోయే స్థితిలో ఉన్న భవనాన్ని పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష పాఠశాల సందర్శించిన సందర్భంలో మాజీ సర్పంచి హర్షణ పెల్లి వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి తొమ్మిది లక్షలు మంజూరు చేయడంతో గదిని పునర్నిర్మాణం చేసి విద్యార్థులకు డైనింగ్ హాల్ కు ఉపయోగపడేలా మాజీ సర్పంచి హర్షణ పెల్లి వెంకటేశ్వరరావు ప్రత్యేక చొరవతో మంచినీటి సౌకర్యంతో పాటు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష సమయమిస్తే ప్రారంభమై విద్యార్థులకు డైనింగ్ హాల్ అందుబాటులోకి వస్తుందని సుల్తాన్పూర్ ప్రధానోపాధ్యాయుడు ఎలిగేడు ఎంఈఓ నరేంద్ర చారి తెలిపారు

## అంబేద్కర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన అగోరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై మొన్నటి రోజున అనుచిత వ్యాఖ్యలు చేసిన అగోరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ అభిమాన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకు రక్షణ కవచంగా రాజ్యాంగాన్ని అందించి ప్రజాస్వామిక దేశంగా ప్రతి జీవికి హక్కులు కల్పించిన మహనీయునిపై ఒక టీవీ ఛానల్ రిపోర్టర్ తో ఫోన్లో మాట్లాడుతున్న సందర్భంలో అంబేద్కర్ గారిని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన అగోరిని చట్టపరంగా శిక్షి ంచాలని వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, మూలే కిషోర్, గుడిసె మనోజ్, రాగుల రాంప్రసాద్, పెంట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

చందుర్తి 21 ప్రభాతవార్త:



చందుర్తి మండలం జోగాపూర్, గుడి పేట ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వినయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీలత, రవి విద్యా కమిటీ చైర్మన్ రాధ, ఉపాధ్యాయులు ఎడ్ల కిషన్, వెంకటేశ్వర్లు, మోనిక, వరలక్ష్మీ ్మ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులను అందజేయాలి

ప్రభాతవార్త-ఎలిగేడు:

ఎలిగేడు మండలంలో రాజీవ్ యువ వికాస్ కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఫారం ను ఇవ్వనివారు ఆధార్ కార్డు రేషన్ కార్డు కుల ధ్రువీకరణ పత్రము బ్యాంకు పాస్బుక్ ఆదాయ ధ్రువీకరణ పత్రంతో పాటు ఒక ఫోటోను మంగళవారం వరకు కార్యాలయంలో అందజేయాలని ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు

## గుండెపోటుతో మహిళ మృతి

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన వంగపల్లి రేఖ (35) గుండెపోటుతో సోమవారం మృతి చెందింది. కాగా ఆమెకు భర్త, కుమారులు రోహిత్, సాత్విక్ ఉన్నారు.

# అంగ రంగ వైభవంగా కృష్ణవేణి ఆవిష్కార్ 2.0 వేడుకలు

రామగిరి ప్రభాతవార్త:





రామగిరి మండలంలోని కల్వచర్ల, సెంటనరీ కాలని లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆవిష్కార్ 2.0 పేరుతో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలలో భాగంగా దాదాపు 800 మంది విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా హెల్మెట్ అవగాహన మీద చేసిన నృత్యం, బెట్టింగ్ యాప్ వలన కలిగే అనర్థాలు, వాటి వలన వాళ్ళ పిల్లలు పడే బాధలు నాటకం రూపంలో ప్రదర్శన చేసిన విద్యార్థినులను అందరూ అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి వేడుకను ఉద్దేశించి మాట్లాడుతూ ఆవిష్కార్2.0 అనగా మేము రెండు ఆవిష్కరణలు చేయబోతున్నామని ఒకటి వచ్చే విద్యా సంవత్సరం సీబీఎస్ఈ కరికులం ను ప్రవేశ పెట్టడం, రెండవది వచ్చే జనవరి మాసం కల్లా నూతన భవనం లోకి పాఠశాలను మార్చడం అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ పాఠశాల ప్రణాళిక లో భాగంగా పాఠశాల స్థాపించిన ఈ 14 సంవత్సరాలలో వారు అందుకున్న విజయాలు, చేరుకున్న లక్ష్యాలను వివరించారు. కార్యక్రమ ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్జీ 3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు , మండల విద్యాధికారి కొంరయ్య , ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు గంట వెంకట రమణ రెడ్డి, టీఆర్ఎస్ఎంఏ నాయకులు మాట్లాడుతూ ఈ 14 సంవత్సరాలలో పాఠశాల అందుకున్న విజయాలు, లక్ష్యాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా వారు వచ్చే విద్యా సంవత్సరం ఆవిష్కరిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ప్రెస్ మిత్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాగారం గ్రామంలో గ్రామసభ

మంథని రూరల్, ప్రభాతవార్త:



నాగారం గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి కట్ట నవీన్ కుమార్, అధ్యక్షతన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామం లోని త్రాగునీరు పారిశుద్ధం వీధి దీపాల నిర్వహణ ఉపాధి హామీ పనులు వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎన్ హెచ్ ఎ ఐ గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనులు రెడీమేడ్ కాంక్రీట్ ఆర్ఎంసి ప్లాంట్ నాగారం శివా రులో నిర్మాణం కొరకు అను మతుల గురించి గ్రామసభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ బూడిద మల్లేష్, మాజీ సర్పంచ్ రామ్ రాజశేఖర్, వైద్య ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

మంథని రూరల్, ప్రభాతవార్త:



మంథని మండలంలోని చిన్నఓదాల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ అనిత అంగన్వాడి చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.గర్భిణులకు బాలింతలకు పోషకాహారం ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. పిల్లలతో కలిసి ప్రతిజ్ఞ చేసి ప్రీస్కూల్ ఆటవస్తులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ దువాసి శారద, లింగాల హర్షిత, దువాసి లక్ష్మి ,, బూర్గుల సరిత, దుండ్ర శ్రీలత, కాయితోజు సుగుణ, లింగాల పద్మ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

చైర్మన్ వేంపేట నర్సా రెడ్డి

మల్లాపూర్ ప్రభాతవార్త:



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మల్లాపూర్ ఆధ్వర్యంలో పాత దాంరాజ్ పల్లి, కొత్త దాం రాజ్ పల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున ఏఎంసి మల్లాపూర్ చైర్మెన్ అంతడ్పుల పుష్ప లత నర్సయ్య ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు వేంపేట నర్సారెడ్డి డైరెక్టర్లు ,పుండ్ర లక్ష్మారెడ్డి , కొత్తూరు నారాయణ ,సుతారి రాజేందర్ నిగరాజం సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ సార్ గారు , పాక్స్ సెక్రటరీ పాదం భూమేష్ , రైతులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతోనే ఎన్నికలు నిర్వహించని కాంగ్రెస్ ప్రభుత్వం

ముత్తారం, ప్రభాతవార్త:

ఓటమి భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని మహాత్మ గాంధీ అన్న మాటలకు కాంగ్రెస్ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల కేంద్రం నుంచి వచ్చే నిధులు రాక, గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. గ్రామాల్లో జై బాపు జై భీం అంటూ ప్రచారం చేసే కాంగ్రెస్ నాయకులకు పల్లెల్లో పరిస్థితి కనపడటం లేదా అని ప్రశ్నించారు. సర్పంచ్లు ఉన్నప్పుడు కేంద్రం అభివృద్ధి జరిగిన పంచాయతీలను ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎంపిక చేసి అవార్డులు, రివార్డులు ఇచ్చేవారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయలేక ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని, సర్పంచ్ల పదవీ కాలం గడిచిన 15 నెలలు పూర్తయిన ఓటమి చెందుతామని ఎన్నికలకు భయపడుతుందని పేర్కొన్నారు.

## కాంట్రాక్ట్ అధ్యాపకులకు అన్యాయం చేస్తే ఊరుకోం

చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొండగట్టు జేఎన్టీయూ కాంట్రాక్ట్ అధ్యాపకుల నిరవధిక సమ్మెలో భాగంగా మూడవరోజు అధ్యాపకులు దీక్షా శిబిరంలో పాల్గొని వినూతన రీతిలో పాదరక్షలు లేకుండా మండుటెండలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ జెఎన్టియు కొండగట్టు కాంట్రాక్టు అధ్యాపకుల నిరవధిక సమ్మె కార్యక్రమానికి చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ సోమవారం రోజున దీక్ష శిబిరంలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో జేఎల్, పిఎల్, డి ఎల్ పోస్టులను క్రమబద్ధీకరించామని, యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను కూడా క్రమబద్ధీకరించడానికి చర్యలు చేపట్టామని అన్నారు. కానీ అంతలోనే ఎన్నికలు రావడం బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడం ప్రభుత్వం మారడం వల్ల ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియ కొనసాగ లేకపోయిందని ఆయన అన్నారు. జీవో నెంబర్ 21 ను విడుదల చేసి ప్రత్యక్ష నియామకాలు చేపట్టి కాంట్రాక్టు అధ్యాపకులందరికీ అన్యాయం చేయడానికి ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో క్రమబద్ధీకరిస్తాం అని హామీ ఇచ్చి ఇప్పుడు ప్రత్యక్ష నియమకాలు చేపడతామని కాంట్రాక్ట్ అధ్యాపకులను తొలగించే ప్రయత్నం చేస్తుందని వారికి అన్యాయం చేయతలపడితే ఊరుకోమని వారి న్యాయమైన డిమాండ్లను అమలు చేసేంతవరకు తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు కృష్ణారావు, కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## దాస్ సేవా సమితి ఆధ్వర్యంలో మూత్రశాలలకు భూమి పూజ

ప్రభాత వార్త ఎలిగేడు:

ఎలిగేడు మండలం రాములపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాల ఆవరణంలో సోమవారం దాస్ సేవా సమితి హైదరాబాదు వారు బాలికలకు మూత్రశాలలు లేకుండా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని తమ సంస్థ ద్వారా 8 లక్షలు వెచ్చించి మూత్రశాలల నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి కోదాడ రవి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి శ్రీవాణి పంచాయతీ కార్యదర్శి రాచర్ల హరిబాబు సిఆర్పి లక్ష్మీ నారాయణ లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# మంథని వార్త

## రైతులను అగ్రభాగాన నిలపెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్, ప్రభాతవార్త:



ఆరుగాలం కష్టపడి పంట సాగుచేసిన రైతును అగ్రభాగాన నిలపెట్టడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బిట్టుపల్లి, గద్దలపల్లి, గోపాల్ పూర్, చిన్న ఓదాల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలతో పాటు దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసం దేశం గర్వించే రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు క్వింటాళ్ కు రూ.500బోనస్, రూ.2 లక్షల రుణమాఫీ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఇబ్బంది పడకుండా ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని రైతులు అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి,కొత్త శ్రీనివాస్, నాయకులు పోగుల మహేందర్, గువ్వల రాజమల్లు, తెలుసూరి కుమార్, కాసు రాజు, వేల్పుల శ్రీనివాస్, అక్కపాక సదయ్య, చంద్రు రాజమల్లు, దొరగొల్ల శ్రీనివాస్, నాగుల రాజయ్య, మేడ రాజయ్య, వేముల లక్ష్మయ్య, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రచ్చపల్లి గ్రామ యాదవ సంఘం ఎన్నిక

మంథని రూరల్ ప్రభాతవార్త:



రచ్చపల్లి గ్రామంలో యాదవ్ సంఘ ఎన్నికను సోమవారం నిర్వహించారు.ఎలక్షన్స్ అధికారి శివ ప్రసాద్ ఆధ్వర్యంలో 9 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.అధ్యక్షులుగా సింగనవేన మల్లేష్,ఉప అధ్యక్షులు ఏదండ్ల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి అసరి నాగరాజు, డైరెక్టర్ కనవేన కొమురయ్య, జగిరి సంజీవ్, కొడరి కుమార్, సింగనవేన ఓదెమ్మ, కనవేన రజిత, కనవేన రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు సింగనవేన మల్లేష్ యాదవ్ మాట్లాడుతు యాదవ్ సంఘ సభ్యుల కోసం ప్రభుత్వం నుండి ఏలాంటి ఉపాధి అవకాశాలు వచ్చిన సమన్వయంతో లబ్దిదారులకు అందేలా కృషి చేస్తాను అవకాశం కల్పించిన యాదవ్ సంఘం నాయకులకు సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో రచ్చపల్లి యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారానికి 'భూ భారతి'

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :





భూ సమస్యల సత్వర పరిష్కారానికి 'భూభారతి' పరిష్కారం చూపుతుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి చట్టం భూ సమస్యలు లేకుండా చేస్తుందని రైతుల పక్షపాతిగా, వారి సమస్యలు పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి భూభారతి చట్టం అమలు చేస్తున్నారని అన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు భూ సమస్యల పరిష్కారానికి అంబేద్కర్ జయంతి రోజున భూభారతి ని ప్రారంభించారని గతంలో బీఆర్ఎస్ పాలనలో రైతులు ధరణి పోర్టల్ ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. భూములకు రక్షణ కల్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పోర్టల్ ను ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతుందని రైతాంగానికి చాలా మేలు జరుగుతుందన్నారు.ముందుగా మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి , షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో ప్రభుత్వ విప్ అడ్లూరి పాల్గొన్నారు ఈ సందర్భంగా 52 మంది లబ్ధిదారులకు 52 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి వో పి మధుసూదన్, తహశీల్దార్ వరదన్,ఎంపీడీవో రామ్ రెడ్డి, వ్యవసాయ అధికారి కరుణ, ఏ ఎం సి చైర్మన్ భీమ సంతోష్ , ఆర్ ఐ లు జీవన్, అనూష,ఏఈవోలు అశ్విని,గంగాధర్ నాయక్, శివలీల,సంధ్య,వంశీ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు

## నృసింహాలయాన్ని దర్శించుకున్న మంచిర్యాల జిల్లా జడ్జి

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని మంచిర్యాల జిల్లా జడ్జ్ నాగోరీ అర్పిత సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు దేవాలయంలోకి ఆమెను ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం దేవాల యంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రంతోపాటు ప్రసాదాన్ని అందించారు. అలాగే దేవస్థానంలో భక్తులకు నిర్వహిస్తున్న అన్నదానం కోసం తన వంతు విరాళంగా రూ .5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గో ఉత్పత్తులవల్ల అధిక లాభాలు

**అఖిల భారత గోరక్ష సహప్రముఖ్ ఆకారపు కేశవరాజు**

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గోవులను రక్షి ంచి గో సంతతి పెంచడం వల్ల గో ఉత్పత్తుల వల్ల గ్రామీణ ప్రాంతాలలో కుటీర పరిశ్రమలు ఏర్పరచుకొని వాటి ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు అని అఖిల భారత గోరక్ష సహ ప్రముఖ్ ఆకారం కేశవరాజు అన్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ విభాగ్ స్థాయి గో రక్ష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా కేశవరాజు మరియు నాలుగు జిల్లాల గోరక్ష ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోరక్ష అనేది కేవలం ఒక నమ్మకానికి చెందినదని మతానికి సంబంధించినది కాదని గోసంతతి పెంచటం వల్ల గో ఆధారిత వ్యవసాయంతో ఆరోగ్యకరమైన అతి తక్కువ ఖర్చుతో కూడిన లాభసాటి వ్యవసాయం చేయవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ గోరక్ష కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు గోరక్ష అవశ్యకతను తెలియజేసేలా మే నెలలో రాష్ట్రవ్యాప్తంగా తాసిల్దార్లకు వినతిపత్రవిచ్చే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టబోతున్నమని తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గోరక్ష ప్రముఖ్ ఇసంపల్లి వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు రాధాకృష్ణ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పద్మాకర్,కార్యదర్శి గజం రాజు,గోరక్ష ప్రముఖ ఆడెపు నరేష్,మండల గోరక్ష ప్రముఖ్ జంగిలి సత్యం,సహ ప్రముఖ్ కోట తిరుపతి,గోశాల ప్రముఖ్ సమిండ్ల సత్యం,సాతాల లక్ష్మణ్, తుకారం, వెంకటేష్,పోచమల్లు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

**అబ్బురపరిచిన విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు**

ఎండపల్లి,ప్రభాతవార్త:





మండలంలోని అంబారిపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి జి. రాంచంద్రం మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయ బృందం విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్నారని, జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో అంబారిపేట విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరి చారని ఈ సందర్భంగా అభినందించారు.రాబోయే విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచడానికి గ్రామస్తులంతా ఉపాధ్యాయ బృందానికి తోడ్పాటు అందించాలని కోరారు. దీనికి ముందు పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు పలువురుని ఆకట్టుకు న్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు చారుమతి, ఎండపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొమ్మ కంటి శ్రీనివాస్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ తనుగుల కవిత, సత్యనారాయణ గౌడ్ పాఠశాల ఉపాధ్యాయులు సిరిపురం మల్లయ్య, జి.రమేష్, ఎం.సుధాకర్, జి.రజిత,జి.మల్లేష్, బి. నాగభూషణం, ఎం .రమ , సి ఆర్ పి రాజారాణి, ఏఎన్ఎం లు బుచ్చమ్మ, చంద్రకళ, ఆశా వర్కర్ లు జాడి లక్ష్మీ ్మ, గుమ్మడి విజయ,అంగన్ వాడి కార్యకర్తలు కె. గౌరీ మణి, ఎండి. జహేదా, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రముఖులు సముద్రాల రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## మరొక ఆరుతడి పంటకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలి

**బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి**

జూలపల్లి,ప్రభాతవార్త:

మరొక సారి ఆరుతడి పంటలకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి డిమాండ్ చేశారు.జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీ83,డీ86 ద్వారా నీళ్ల ఇస్తే పంట చేతికచ్చే అవకాశం ఉందని ఒకవేళ నీళ్లు ఇవ్వాక పోతే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.అలాగే భూ భారతి పై అవగాహన సదస్సు పై మాట్లాడుతూ ఈ సదస్సు లో రైతులు మినహా అధికారులు కాంగ్రెస్ నాయకులు ఉన్నారని అన్నారు.ధరణి,భూ భారతి రెండు ఒకేలాగా ఉన్నాయని ఏమి మార్పు లేదని అన్నారు.రైతులకు అవగాహన కల్పించాలి కానీ అధికారులు నాయకులకు కాదని ఏద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొప్పుల మహేష్,ధర్మపురి అసెంబ్లీ ఇంచార్జి కన్నం అంజయ్య,బీజేపీ సీనియర్ నాయకులు గుడిపాటి సంతోష్ రెడ్డి,బొజ్జ సంపత్,బుసారావు రవీందర్,సంపత్ రెడ్డి,కోడూరి రాజేశ్వర్,గడ్డం తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయిస్తే నే మద్దతు ధర

ధర్మపురి ప్రభాతవార్త:



రైతులు పండించిన ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తేనే ప్రభుత్వం అందించే మద్దతు ధర లభిస్తుందని తహసిల్దార్ కృష్ణ చైతన్య అన్నారు. ధర్మపురిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కమలాపూర్ నాగారం గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు 17!! తేమ కలిగిన నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయిస్తే ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, సాధారణ రకం ధాన్యానికి రూ.2300 లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు, సహకార సంఘం సీఈవో రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్

ఎండపల్లి-ప్రభాతవార్త:



మండలం లోని అంబారిపేట, గోడిసేలపేట్ గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్ష హాల్ టికెట్స్ విడుదల

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్ లో ఈ నెల 27 తేదీన ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు నిర్వహించే 20252026 ప్రవేశ పరీక్ష హాల్ హాల్ టికెట్లు సంబంధిత వెబ్సైట్ టి పి ఎస్ ://తెలంగాణఎంఎస్.సిజీజీ.జీవి.ఇన్/ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని కండ్లపల్లి మోడల్ స్కూల్లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని పరీక్షకు హాజరు కాగలరని పాఠశాల ప్రిన్సిపల్ డి సరిత దేవి తెలిపారు ఈనెల 27న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 6వ తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు 7వ, 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు.

## డంప్‌మెన్, ట్రిప్‌మెన్ పోస్టులకు వ్రాత పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సెక్టార్3 సింగరేణి ఉన్నత పాఠశాలలో 11 ఇంటర్నల్ డంప్ మెన్, ట్రిప్ మెన్ పోస్టులకు వ్రాత పరీక్షలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌టుటు జీఎం ఎం.రాముడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ వ్రాత పరీక్షలకు 110 మంది అంతర్గత అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 109 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, పాఠశాల హెడ్మాస్టర్ ఎన్.సుందర్ రావు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికీ జీవన నైపుణ్యం తప్పనిసరి

**-వచ్చే విద్యా సంవత్సరం అన్ని పాఠశాలల్లో "లైఫ్ స్కిల్స్"**
**-కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





ప్రతి విద్యార్థికి జీవన నైపుణ్యం తప్పనిసరి అని, అప్పుడే వారు భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించగలరని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చేపట్టిన "జీవన నైపుణ్యంసవాళ్లు స్థిరత్వం" కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో జీవన నైపుణ్యంపై వివిధ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. అందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులతో విటమిన్ గార్డెన్ ఏర్పాటుచేసి, ఉత్పత్తిని వారి చేతే మార్కెటింగ్ చేయించామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేల రకం, విత్తన శుద్ధి, ఎరువులు, పంట రకాలు, కొలతలు అమ్మకంలో మెళకువలు, అకౌంటింగ్, బుక్ కీపింగ్ వంటి అనేక భిన్నమైన అంశాలను విద్యార్థులు నేర్చుకున్నారని తెలిపారు. గణితము, సైన్స్ టీచర్లను ఇందులో భాగస్వామ్యం చేసామని, చదువుకున్న అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు నైపుణ్యం సాధించగలరని వివరించారు. జీవన నైపుణ్యంలోని సవాళ్లు భవిష్యత్తులో వారికి మంచి మార్గాన్ని చూపుతాయని, వివిధ రంగాల్లో రాణిస్తారని అన్నారు. లాభ నష్టాలను, ఉపాధి మార్గాలను వారు ఎంచుకునే నైపుణ్యాన్ని సాధిస్తారని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో అన్ని స్కూళ్లలోనూ లైఫ్ స్కిల్స్ కార్యక్రమాన్ని ప్రవేశపెడతామని పేర్కొన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి మాట్లాడుతూ ఈ ఏడాది ఎంపిక చేసిన కొన్ని పాఠశాలల్లో లైఫ్ స్కిల్ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు విజయాన్ని సాధించాలని అన్నారు. రానున్న విద్యా సంవత్సరంలోనూ ఈ కార్యక్రమాన్ని విస్తరి స్తామని, విద్యార్థులు మరిన్ని మెళకువలు నేర్చుకోవాలని ఆకాంంంచారు. సహజసిద్ధమైన ఎరువుల తయారీ, వర్మీ కంపోస్ట్ ని కూడా వచ్చే ఏడాది ప్రారంభిస్తామని తెలిపారు. పాఠశాలలో నేర్చుకున్న అంశాలను ప్రయోగాత్మకంగా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జన్య ఫౌండేషన్ చైర్మన్ సురేందర్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో భూములకు భరోసా

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:





ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో రైతుల భూములకు పూర్తి స్థాయిలో భరోసా ఉంటుందని, రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. మెటుపల్లి మండలంలోని విదిత్ రెడ్డి గార్డెన్ లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం) 2025 పై ఏర్పాటు సోమవారం చేసిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈసందర్భంగా రైతులనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూభారతి వల్ల పెండింగులో ఉన్న భూసమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుం దన్నారు. అలాగే రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూభారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని, 30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూ భారతి అంశాలను రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూభారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగప డుతుందన్నారు. అనంతరం మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ భూభారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలపై రైతులకు అవగాహన కల్పించారు .గతంలో ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ వ్యవస్థ లేదని ,ఇప్పుడు మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కూన గోవర్ధన్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి దీపిక, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం ద్వారా రైతుల భూములకు పరిష్కారం

జూలపల్లి, ప్రభాతవార్త:



భూభారతి చట్టంతో సాదా బైనమూనాలకు మోక్షం లభిస్తుందని అదనపు కలెక్టర్ వేణు తెలిపారు. జూలపల్లి మండల కేంద్రంలో సోమవారం గోల్డెన్ ఫంక్షన్ హాల్ ఆవరణంలో తాసిల్దార్ స్వర్ణలత ఆధ్వర్యంలో రైతుల సమక్షంలో భూభారతి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణు మాట్లాడుతూ భూభారతి చట్టంతో రైతుల భూములకు రక్షణ కలుగుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం సాధ్యమైతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిపుణుల కమిటీతో అధ్యయనం చేసిన ఈ చట్టంలో రెండంచెల వ్యవస్థలో అప్పీలు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. భూమి వివరాలను మ్యాపులో పొందుపరుస్తామన్నారు. అలాగే భూమి ఉన్న ప్రతి రైతుకు భూదారుకార్డు జారీ చేస్తామన్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాలు అప్పీల్ వ్యవస్థ రివిజన్ అధికారాలు గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డులను భూమి హక్కుల రికార్డులు భూభారతి పోర్టల్ లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ వేణుగోపాలరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్ము పోశాలు, ధారబోయిన నరసింహం యాదవ్, తాసిల్దార్ స్వర్ణ, డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో పద్మజ, ఎంపీఓ అనిల్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష, ఆర్ఐ భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### బాధితుల సమస్యల

# పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**-జిల్లా ఎస్పీ బి గీతే మహేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ బింగితే మహేష్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 25 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

### నష్టపోయిన పంటలకు

# పరిహారం అందించాలి

**-ఎంపీ అరవింద్**



ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మండలంలోని కోజన్ కొత్తూరు గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం కురిసిన అకాల వడగండ్ల వర్షాలకి నష్టపోయిన పంటలను నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పంట నష్టం పై సత్వరమే సర్వే నిర్వహించి, నష్టపోయిన పంటకి ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందజేయాలని, కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని నివేదిక పంపాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంటే పంటకు జరిగిన నష్ట పరిహారం అందేదని, కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాని అమలు చేయకపోవడంతో ఇప్పుడు రైతులకు నష్టం జరిగిదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, మండల అధ్యక్షులు బాయి లింగారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు, సుకెందర్ గౌడ్ జిల్లా నాయకులు వాడేపల్లి శ్రీనివాసన్, వెంకట్ రెడ్డి, సదశివ్, రుద్ర శ్రీనివాస్, సుదవేణి మహేష్, తుకారాం గౌడ్, తిరుమల వాసు, శ్రీనివాస్, నవీన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, మండల నాయకులు సుంచు రణధీర్, తిరుమల చారి, రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదుపు తప్పి చెట్టును ఢీకొన్న కారు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

మండలం లోని చిల్వాకోడూర్ శివారులో కారు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది కారులో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన వారికి గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన సమాచారం మేరకు మంచిర్యాలకు చెందిన రాంచందర్ (50) కుటుంబ సభ్యులు వేములవాడ లో దైవదర్శనం చేసుకుని తిరుగు ప్రయాణం లో గొల్లపల్లి మీదుగా మంచిర్యాలకు వెళుతుండగా చిల్వాకోడుర్ వద్ద కారు ప్రమాదానికి గురైనది కారులో ప్రయాణిస్తున్న రాంచందర్ కు కాలు ,చెయ్యి విరిగింది ముగ్గురికి గాయాలయ్యాయి కారు నుజ్జు నుజ్జయింది స్థానికులు అంబులెన్స్ కు సమాచారం అందించటంతో 108 లో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

## యువ వికాసం లక్ష్యాల కేటాయింపు ప్రణాళిక బద్ధంగా చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రాజీవ్ యువ వికాసంపై సంబంధిత అధికారులతో రివ్యూ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రాజీవ్ యువ వికాసం క్రింద గ్రామాలకు లక్ష్యాల కేటాయింపు ప్రక్రియ ప్రణాళికా బద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రాజీవ్ యువ వికాసంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నిరుద్యోగ యువత యువకులు ఆత్మగౌరవంతో జీవించేలా ఈ పథకాన్ని రూపొందించామని అన్నారు. బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులు యువకులకు అవసరమైన గైడెన్స్ అందించాలని కలెక్టర్ తెలిపారు. మనకు అందుబాటులో ఉ!!న్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మండలాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, బ్యాంకర్లు రాజీవ్ వివో వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, అనర్హుల దరఖాస్తులను తిరస్కరించిన తర్వాత ఆమోదయోగ్యమైన దరఖాస్తుల సంఖ్య ఆధారంగా ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ మైనారిటీ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యువ వికాసం యూనిట్ తుది లక్ష్యాల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. ఏప్రిల్ 23 లోపు బ్యాంకర్లు, మండల స్థాయి అధికారులు!! సంయుక్తంగా దరఖాస్తులను పరిశీలించి సిబిల్ స్కోర్ , గతంలో ఎన్.పి.ఏ ఉందా వంటి ప్రమాణాలు పరిశీలించి అనర్హుల దరఖాస్తులు తొలగింపు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 50 వేల రూపాయల వరకు 100శాతం సబ్సిడీ, లక్ష రూపాయల వరకు 90శాతం సబ్సిడీ, 2 లక్షల వరకు 80శాతం సబ్సిడీ, 4 లక్షల వరకు 70శాతం సబ్సిడీ తో యూనిట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఏప్రిల్ 14 వరకు వచ్చిన రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను మండలాల వారిగా, మున్సిపాలిటీలలో ప్రత్యేక బృందాలను బ్యాంకర్లతో కలిసి ఏర్పాటు చేస స్క్రూటినీ చేయాలని , అర్హుల జాబితాను కేటగిరీల వారీగా ఎంపిక చేసి జిల్లాకు పంపాలని అన్నారు.! జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆమోదంతో తుది జాబితా రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జె.రంగా రెడ్డి, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్, ఈడి ఎస్సీ కార్పొరేషన్, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జరుగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్ఎస్‌సి, ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 26 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:00 మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్స్‌లలో ఓపెన్ స్కూల్!! ఎస్ఎస్‌సి, ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని, ఎస్ఎస్‌సికు 1 పరీక్షా కేంద్రం, ఇంటర్మీడియట్‌కు 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 4 సెంటర్లను సందర్శించారని తెలిపారు. 10వ తరగతి పరీక్షకు 286 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 251 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఇంటర్ పరీక్షకు 621 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 562 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యున్ని ఆశ్రయించిన బాధితులు

గోదావరిఖని, ప్రభాతవార్త:



తమకు సంబంధించిన భూమిలో కొంతమంది సంబంధం లేని వ్యక్తులు భూమి, ఇల్లు కబ్జా చేసి తప్పుడు మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకుని, మాదిగ కులం పేరుతో బూతులు తిడుతూ తమను ఇబ్బందులకు గురి చేస్తూ చంపడానికి ప్రయత్నిస్తున్నారని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్‌ను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని భూమ్ నగర్‌కు చెందిన బాధితులు మన్యంపల్లి యేసుమని, రాజ్యలక్ష్మి ౹లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆశ్రయించారు. ఎన్టీపీసీ గెస్ట్‌హౌస్‌లో సోమవారం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్‌ను బాధితులు కలిసి సమస్యపై విన్నవించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. కోర్టు తీర్పులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వ్యక్తులపై, ఎస్సీ మాదిగ కులం పేరుతో తిడుతూ బెదిరింపులకు గురి చేస్తున్న వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బెదిరింపులు, హత్యాయత్నం తదితర చట్ట పరిధిలో వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలిసిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, మాజీ జడ్పిటిసి ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు లంక సదయ్య, రాష్ట్ర కార్యదర్శి మంథన లింగయ్య, జిల్లా కో కన్వీనర్ సంకనపల్లి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ బాసంపల్లి కొండయ్య, దళిత నాయకులు కుక్క కనకరాజు, కుక్క మల్లేష్, సతీష్ తదితరులున్నారు.

## ట్రాక్టర్ తలిగి ఎడవల్లి రాజిరెడ్డి మృతి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని గుండ్లపల్లి గ్రామస్తులైన ఎడవెల్లి రాజిరెడ్డి కి ట్రాక్టర్ తగిలి మృతి చెందిన సంఘటన (కేశవపురం) గుండ్లపల్లి లో జరిగింది ఎడవల్లి మల్లారెడ్డి తండ్రి రాజిరెడ్డి (కేశపురం) గుండ్లపల్లి గ్రామస్తుడు ప్రస్తుతం ఆర్కే సిక్స్ శ్రీరాంపూర్ నస్పూర్ మండలం మంచిర్యాల జిల్లా అను అతని తండ్రి ఎడవల్లి రాజిరెడ్డి తండ్రి వీరారెడ్డి (85 ) కులం రెడ్డి వృత్తి వ్యవసాయం ఫిర్యాదు దారుణకి వరసకు బాబాయ్ అయినటువంటి ఎడవల్లి అనంతరెడ్డి తండ్రి లింగారెడ్డి 63 కులం రెడ్డి కేశపురం గుండ్లపల్లి అను అతనికి మానేరు వాగు ఒడ్డుకు వరి పొలం ప్రక్క పక్కన కలదు కలదు ఆదివారం సాయంత్రం అందాజ 4గంటల 30 నిమిషాల సమయంలో అనంతరెడ్డి తన వరి పొలంలో హార్వెస్టర్తో కోస్తున్నాడని తెలిసికొని రాజిరెడ్డి తన పొలం కోయమని అనంతరెడ్డిని అడిగినాడు అనంతరెడ్డి తన పొలం కోసిన తర్వాత రాజిరెడ్డి పొలం కోస్తామని అనంత రెడ్డి పొలం కోస్తున్న సందర్భం లో అనంత రెడ్డి ట్రాక్టర్ వెనుక రాజిరెడ్డి కూర్చొని ఉండగా అనంతరెడ్డి నిరక్ష ్యంగా వేగంగా తన ట్రాక్టర్ను వెనుకకు తీయడం వల్ల రాజిరెడ్డి తలకు ట్రాక్టర్ హైడ్రాలిక్ రాడ్ తలగడం వలన రక్త గాయం అయినది రాజిరెడ్డిని 108 అంబులెన్స్ లో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరీక్షి ంచి మరణించినారని ధ్రువీకరించినారు అనే ఫిర్యాదు మేరకు పొత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నానని తెలిపారు.

## అకాల వర్షం..అపార నష్టం

ప్రబాతవార్త కోనరావుపేట:

అకాల వర్షాల కారణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మండలం నిమ్మపల్లి, వట్టిమల్ల,ఎగ్లాసుపూర్ గ్రామాలలో ఈదురు గాలులు, వడగళ్ళ వానతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.నిమ్మపల్లి ప్రధాన రహదారి పై చెట్లు విరిగి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వర్షాల కారణంలో వందల ఎకరాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తడిచిపోయింది. చేతికి వచ్చిన పంట ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వాన కారణంగా నేల రాలడంతో తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం ఆదు కోవాలని రైతులు వేడుకుంటున్నారు.



## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను అందజేయాలి

ఎంపీడీవో..

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలో రాజీవ్ యువ వికాసం క్రింద ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్క లబ్ధిదారుని యొక్క ఆన్లైన్లో చేసుకున్న ధరఖాస్తు ఫారం తోపాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరం పత్రం, ఆధాయ ధ్రువీకరణ పత్రం ఏదైనా రంగములో ప్రావీణ్యం వున్న సర్టిపికెట్ లు మరియు ఒక పాస్ ఫొటో తో సహా మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు రేపు మధ్యాహ్నం 12:00 గ. ల వరకు అందజేయాలని ఎంపీడీవో జీ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు

## బిఆర్ఎస్ అంటేనే తెలంగాణ బిడ్డల పార్టీ

27న జరగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయండి

మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిఆర్ఎస్ అంటేనే తెలంగాణ బిడ్డల పార్టీ అని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ ఇంచార్జ్ దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఈనెల 27న చలో వరంగల్ ఎల్కతుర్తి లో జరగనున్న టిఆర్ఎస్ రజోత్సవ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభను విజయవంతం చేయడానికి కాను పెద్దపల్లి నియోజకవర్గం నుండి సుమారు పదివేల మంది కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలి వెళ్లడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం అయ్యాయని తెలిపారు. నేటి బిఆర్ఎస్ పార్టీ, అనాటి టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, ఈ సభను తెలంగాణ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు విచ్చేసి రజతోత్సవ సభన పండగలాగా చేసుకోవడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ బిడ్డల పార్టీ అని, తెలంగాణ ఆత్మగౌరానికి ప్రతీక అని, తెలంగాణ ఆత్మగౌరాన్ని మరొకసారి స్రృపిషించు కోవడానికి, ఈ సభ ద్వారా మరొకసారి తెలంగాణ ప్రజలందరూ కూడా తిరిగి తెలంగాణ ఉద్యమంలో ఏ విధంగా పనిచేశామో అదేవిధంగా పనిచేస్తూ మళ్లీ తెలంగాణలో ప్రభుత్వాన్ని తెచ్చుకోవడానికి, ప్రజల్లో ఒక ఉత్సాహాన్ని రేకెత్తించడానికి, ఈ సభ ఏర్పాటు చేయడం జరుగుతొందని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా పార్టీ ఏర్పడి 25వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా ఈ సభను గొప్పగా నిర్వహించుకోవడానికి తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి లక్షలాదిగా ప్రజలు తరలి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అదేవిధంగా పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి దాదాపుగా పదివేల మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లడానికి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులు గాని, ప్రైవేట్ బస్సులు, ఇతర బస్సులు అలాగే ఫోర్ వీలర్ ఆటోలు, కార్లు, టాటా ఏసీలు గ్రామాల వారిగా ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆయా గ్రామాలకు ఇన్చార్జిలను, వాహనాల వారిగా కూడా ఏర్పాటు చేయడం జరిగిందనీ, పెద్ద ఎత్తున గ్రామాల ఎంత ఉత్సాహంగా సభకు వెళ్లడానికి ప్రతి ఒక్కరూ సిద్ధమవుతున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అంతట వారే ఉత్సాహంతో రజతో సభకు వెళ్లడానికి ముందు ముందుకు వస్తున్నారనీ పేర్కొన్నారు. ఒక జాతరకు అలాగే ఒక తీర్థానికి వెళ్లేవారు లాగా బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ కార్యక్రమానికి వెళ్లడానికి ప్రజలు కార్యకర్తలు నాయకులు ఉత్సాహంగా ఉన్నారన్నారు. 27వ తేదీ ఉదయం 11 గంటల నుండి గ్రామాల నుండి బస్సులు, వాహనాలు ప్రారంభమవుతాయని, సాయంత్రం ఐదు గంటలకు సభ ప్రారంభమవుతుందనీ, కనుక ముందే వెళ్లి మేము ఆ సభ ప్రాంగణంలో ఉండాలని ఆలోచనతోటి ప్రతి ఒక్కరు కూడా ముందుగానే గ్రామాల నుండి బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నారు. అటు సభలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ ప్రసంగం ఉంటుంది కనుక కెసిఆర్ మాట వినాలి కేసిఆర్‌ని చూడాలి అనే ఆలోచనతోటి శ్రేణులన్నీ పెద్ద ఎత్తున త్వరగా ఉదయాన్నే బయలుదేరి, సభా ప్రాంగణానికి తరలి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మాజీ ఎంపీపీ తానిపర్తి బాలాజీ రావు, పెద్దపల్లి, ఓదెల మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, తానిపర్తి మోహన్ రావు, సయ్యద్ ముబీనుద్దీన్, నిదానపురం దేవయ్య, పుధారి చందర్ శేఖర్, నెత్తెట్ల సతీష్, కమటపు శ్రీధర్, ప్రేమ్, శ్రీకాంత్, ౘబెరం నటరాజ్, అతిక్, ముబాసిడర్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలము లో తుంగూరు గ్రామంలో గౌరవ ఎస్ పి శ్రీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు బీర్పూర్ మండల ఎస్ ఐ కుమారస్వామి మరియు పోలీసులు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై కుమారస్వామి గ్రామ ప్రజలకు యువతకు సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలన, ట్రాఫిక్ నియమాలు, సామాజిక రుగ్మతలు, మూఢనమ్మకాలు మరియు ఆధునిక చట్టాలపై అవగాహన కల్పించారు. 18 ఏళ్ల లోపు వారికి వాహనాలు డ్రైవింగ్ చేయడానికి అనుమతి ఇవ్వద్దని, మొబైల్ ఫోన్లు ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని డిజిటల్ అరెస్టులు అంటూ వచ్చే వాట్సాప్ కాల్స్ ను నమ్మొద్దని వెంటనే పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ చేయాలని, ఎవరైనా సైబర్ క్రైమ్ వలన మోసపోతే గోల్డెన్ అవర్ అంటే ఒక గంటలోపే 1930 కి కాల్ చేసి తెలపాలని సమీపంలో పోలీస్ స్టేషన్కు కంప్లైంట్ ఇవ్వాలని సూచించారు. గ్రామాలలో ఎటువంటి మూఢనమ్మకాలను నమ్మకూడదని వేసవిలో పాఠశాలకు సెలవు ఉన్నందున చిన్న పిల్లలు చెరువులు కుంటలు పొంటి వెళ్లకుండా చూసుకోవాలని తెలియజేశారు. పోలీస్ కళాబృందం వారు సంగీత దప్పుచప్పులతో అవగాహన కల్పించే పాటలు వినిపించారు. సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై పాటల రూపంలో పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల ఎస్సై కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ చందులాల్ కానిస్టేబుల్ వెంకటేష్, మరియు పోలీస్ కళాబృందం వారు పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు త్రాగునీటి వసతులు కల్పించాలి

జిల్లా కలెక్టర్ కు లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పట్టణ ప్రజలకు త్రాగునీటితోపాటు , విద్యుత్ దీపాలు డ్రైనేజీ , తదితర సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు మాజీమంత్రి జీవన్ రెడ్డి సోమవారం లేఖ రాశారుస్థానిక సంస్థలకు పాలక మండలి పదవికాలం ముగియటంతో, ప్రత్యేక అధికారులు ఆధ్వర్యంలో పాలన కొనసాగుతుండటంతో ప్రజానీకం త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కోకుండ అధికార యంత్రాంగం ప్రత్యేకమైన శ్రద్ధ కనబరచవలసిన ఆవశ్యకత ఉందని ప్రత్యేకించి జగిత్యాల పట్టణం జిల్లా కేంద్రం కావటంతోపాటు 48 వార్డులు కలిగి ఉండి దాదాపు లక్షపైగా జనాభా కలిగి ఉండటముతో పాలక మండలి బాధ్యత యావత్తు ప్రత్యేక పాలన అధికారి, ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ తోపాటు సంబంధిత అధికార యంత్రాంగంపై ఉంటుందని జగిత్యాల పట్టణం ఉమ్మడి రాష్ట్రం నుండి కూడా ప్రత్యేకించి త్రాగునీటికి ఏవిధమైన సమస్య ఉత్పన్నం కాకుండ అనునిత్యం త్రాగునీటి సరఫరా కల్పిస్తున్నటువంటి ప్రత్యేకత జగిత్యాల మున్సిపాలిటీ కలిగి ఉన్న విషయం తెలిసిందే ఈ పరిస్థితులలో ఇటు త్రాగునీటికి సంబంధించి కాని త్రాగునీటితోపాటు పారిశుద్ధం వీధి దీపాల ఏర్పాటుకు సత్వరమే పరిష్కరింపజేసే దిశగా సమస్యలపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు స్పందించటానికి వారి దృష్టికి తీసుకవెళ్లుటకు మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు.

## నీటి కొరత లేకుండా పరిష్కరించాం

### -ఎంపిడిఓ బాలరాజు

నెల్లికుదురు,ఏప్రిల్ 21, ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు గ్రామం లోని ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బందులు పడ్తున్నట్లుగా గ్రామంలోని ప్రజలు సోమవారం ధర్నా నిర్వహించి నట్లుగా తమ దృష్టికి రావడంతో తక్షణమే స్పందించి నీటి కొరతలేకుండా చర్యలు తీసుకుని పరిష్కరించినట్లు స్ధానిక ఎంపిడిఓ బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ....గ్రామం ఉన్న మంచినీటి సమస్యను గుర్తించిన తాము సిబ్బంది సహకారంతో విద్యుత్ మోటర్లకు మరమత్తులు నిర్వహించి సమస్య ఉన్న ప్రదేశానికి మంచి నీటిని అందించడంతో సమస్యను తీర్చినామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బీ.ఆర్.ఎస్ రజతోత్సవ సన్నహక సమావేశాలు

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కమ్మునుర్ గ్రామం లో త్వరలో జరగబోయే బీఆర్ఎస్ 25వ రాజతోత్సవల సభ గురించి బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు సుమన్, మాజీ జెడ్పిటిసి కొలుమూల రమణ ల ఆధ్వర్యంలో కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసినట్టుతెలిపారు. ఈ సందర్భంగా కోలుముల రమణ సుమన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా త్వరలో జరుపుకోబోయే రజతోత్సవాలలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల నిలబెట్టుకోవడంలో విఫలమైందని బీఆర్ఎస్ పార్టీకి ప్రజలలో ఆదరణ ఏమాత్రం తగ్గలేదని ప్రజలందరికీ బి ఆర్ ఎస్ పార్టీ గుర్తుకొస్తుందని బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు పార్టీని ప్రజలలో చిరస్థాయిగా నిలిపాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు తాటి రామన్న, గంగాధర్, మాజీ సర్పంచ్ ,రత్నయ్య రామయ్య రాయమల్లు నరేందర్ మల్లయ్య రాజయ్య మల్లేశం, దేవయ్య రాజన్న ,నారాయణ ,ధర్మయ్య ,మల్లయ్య మరియు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ధ్వంసం చేసిన వారిపై కేసు నమోదు

చందుర్తి,ఏప్రిల్ 21: ప్రభాతవార్త:

ఇంట్లో అక్రమంగా ప్రవేశించి సీసీ కెమెరాలు ధ్వంసం చేసిన ఘటనలో ముగ్గురు పై కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్సై అంజయ్య తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం చందుర్తి మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన చింతం తిరుపతి లిఖిత లు 2019లో ప్రేమ వివాహం చేసుకున్నారు. ఉద్యోగరీత్యా తిరుపతి అమెరికాకు వెళ్లగా లిఖిత ఇంటి వద్ద ఉంటూ అత్తమామల బాగోగులు చూసుకుంటుంది. ప్రేమ వివాహం నచ్చని తిరుపతి అన్న రాజేశం,వదిన రమాదేవి, వారి కుమారుడు వంశీ లు ఇంట్లో అక్రమంగా ప్రవేశించి అసభ్య పదజాలంతో దూషించి సీసీ కెమెరాలను ధ్వంసం చేసినట్లు లిఖిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంజయ్య తెలిపారు.

## రోడ్డుపై అడ్డుగా పడిపోయిన చెట్టును తొలగించిన ఎస్సై

గార్ల, ఏప్రిల్21 ప్రభాతవార్త:



ఆదివారం రాత్రి విపరీతంగా వీచిన ఈదురు గాలిదుమారానికి రోడ్డుపై విరిగిపడిపోయిన చెట్టును ఎస్సై షేకన రియాజ్‌పాష పోలీస్‌సిబ్బంది సహాయంతో తొలగించి మానవత్వాన్ని చాటుకున్నారు. వీపరీతంగా వీచిన ఈదురు గాలీదుమారానికి గార్ల నుండి డోర్నకల్ వెళ్ళే రహదారిపై చెట్టు విరిగిపడి పోవడంతో సమాచారం అందుకొని రాత్రికి రాత్రే పోలీస్‌సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకొని విరిగిపడిపోయిన చెట్టుకొమ్మలను తొలగించి రహదారిపై వాహనదారులకు రాకపోకలు సాగించుటకు వీలుకల్పించారు. రోడ్డుపై పడిపోయిన చెట్టు కొమ్మలను హుటాహుటీన తొలగించి ప్రమాదాలు చోటుచేసుకోకుండా తగు చర్యలు చేపట్టినందుకు వాహనదారులు ఎస్సై, పోలీస్‌సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దు

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని, అలాగే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు రైతులు సహకరించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మండలంలోని మేడిపల్లి, సత్తక్కపల్లె గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, కొనుగోళ్ళు సజావుగా సాగేలా పరస్పర సహకారం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కూన గోవర్ధన్, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, నాయకులు పీసు తిరుపతి రెడ్డి, ఆరేళ్ళ రాజగౌడ్, శ్రీధర్, మహమ్మద్ ఖుతుబద్దీన్ పాషా, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యదర్శిగా మేరుగు మల్లేశం గౌడ్

తొర్రూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:

మహబూబాబాద్ గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జిల్లా కార్యదర్శిగా తొర్రూరు మండలం గుర్తూరు గ్రామానికి చెందిన మేరుగు మల్లేశం గౌడ్ ను నియమించినట్లు మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతల రమేష్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామాక పత్రం మల్లేశం గౌడ్ ఇచ్చినట్లు తెలిపారుల. మల్లేశం గౌడ్ గత కొన్నేళ్లుగా డా కులానికి చేస్తున్న సేవలను గుర్తించి కార్యదర్శిగా నియమించనట్లుగా రమేష్ గౌడ్ తెలిపారు. ఈ నియాయకం ప్రకారం రెండు సంవత్సరాలు పదవిలో ఉండనున్నట్లు రమేష్ గౌడ్ వివరించారు. తనను కార్యదర్శిగా నియమించిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్‌కు, తన ఎన్నికకు సహకరించిన మోకు దెబ్బ గైరవ అధ్యక్షులు పొత్తి సారయ్య గౌడ్ కు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు తోటకూరి రాందాస్ గౌడ్‌కు మల్లేశం గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## అమెరికా ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి

తొర్రూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:

భారత్, అమెరికా స్వేచ్ఛ వాణిజ్యం పేరుతో వ్యవ సాయ రంగానికి, పాడి పరి శ్రమ, మత్స్య రంగానికి నష్టం చేసే ఒప్పందాలురద్దు చేసుకొని కాపాడాలని అని కిసాన్ సంయుక్త మోర్చా నాయకులు ముంజంపల్లి వీరన్న, ఎండి యాకుబ్, ఊడుగుల లింగయ్య ఆలకుంట్ల సాయిలు అన్నారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రం గాంధీ సెంటరల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ భారత్ వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. అమెరికాతో భారతదేశ ఒప్పందాలకు దేశ వ్యవసాయ రంగాన్ని సామ్రాజ్య వాద బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పి మోడీ దేశద్రోహానికి పాల్పడుతున్నాడని వారు ఆరోపించారు. ఇప్పటికే అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న భారత వ్యవసాయ రంగం ముఖ్యంగా ఆహార ఆత్పత్తులు పాలు చేపలు తదితర వృత్తుల్లో కొట్లాదిమంది జీవిస్తూ వారి కుటుంబాలను పోషించుకుంటే ఒక కలం పోటుతో వారి బతుకుల్లో నిప్పులు పోస్తున్న మోడీ కుహనా దేశభక్తిని ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని అన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడితో చేయబోతున్న ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని, రైతులు, చిన్న వృత్తుల కార్మికులు, అన్ని రంగాల ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జమ్ముల శ్రీను, ఏకాంతం ,వల్లపు సాయిలు, గద్దల వెంకటయ్య, యాకయ్య, యాకుబ్, సంపత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు

తొర్రూరు,ఏప్రిల్ 21,ప్రభాతవార్త:

ప్రజా ప్రభుత్వ సంక్షేమ ప్రభుత్వనికి ఆకర్శితులై మండలం లోని వెలికట్ట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దేశగాని బిక్షపతి రిటైర్డ్ పోస్ట్ మాస్టర్, కె.కొండల్ రెడ్డి, ఎండి యూసుఫ్, దీకొండ విష్ణు వర్ధన్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఆకర్షితులై బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతు న్నారని తెలిపారు.

## రైతు మహోత్సవనికి భారీగా తరలివెళ్లిన రైతులు

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం నుండి సోమవారం రోజు నిజామాబాద్ జిల్లాలోని స్థానిక జి జి కాలేజీ గ్రౌండ్ లో మూడు రోజులు జరిగే తెలంగాణ రైతు మహోత్సవం కార్యక్రమనికి వీర్నపల్లి మండలం నుండి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో తరలివెళ్లడం జరిగింది ఇట్టి రైతు మహోత్సవనికి ఏ ఎం సి చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లక్ష ్మన్, మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, మండల వ్యవసాయ క్షేత్ర అధికారి జయ,డైరెక్టర్లు మదన్, మంజుల, సంతోష్, చెంద్రమోళి, పర్లపల్లి దేవయ్య, నక్క శ్రీనివాస్,వీర్నపల్లి మాజీ సర్పంచ్ పాటి దినకర్, సామల్ల సతీష్, దార్ల తిరుపతి, దేశారాజు కుమార్, లెంకల రాజు,బాబాయి చెరువు తండా గ్రామశాఖ అధ్యక్షులు భూక్య సంతోష్, మండేపల్లి రవి, గుగులోతు హరిలాల్, గజన్ లాల్, లచ్చిరాం మండల వివిధ శాఖల కమిటీల నాయకులు అధికసంఖ్యలో రైతులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తరలివెళ్లడం జరిగింది

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ

ఇల్లంతకుంట, ప్రభాతవా



ఇల్లంతకుంట మండలములోని గాలిపల్లి గ్రామములో సోమవారం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమ నిర్వహించారు. కా ర్య్ర క మానికి సిడిపివో ఉమారాణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ ర్బి ణీలకు బొట ్ట గాజులు బట్టలు పండ్లు అందించి సామూహిక శ్రీమంతం ని ర్వహిం చా రు.ఆమె మాట్లాడుతూ పోషణ పక్షం జాతర కార్యక్రమం ఈనెల 8వ తేదీ నుంచి 22వ తేదీవరకు జరుగుతుందన్నారు.వెయ్యి రోజులు గర్భిణీ ల న ుంచి బాలింతల వరకు పౌష్టిక ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని, అ ం గ్న్వాడి కేంద్రంలో వారికోసం ప్రత్యేకంగా పోషక పదార్థాలు ఎక్కువగా ఉ న్నారు. పోషక పదార్థాల వల్ల పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉం టుందని స ూచించారు. పిల్లలకు అక్షరాబ్యాసంనిర్వహించారు. ఈ కార ్యక్రవ ు ము లో ఎ ైద్యురాలు జీవ న జ్యోతిగ్రామపంచాయితీ కార్య దర్శి అ నిల్, అ ం గన్వాడీ టీచ ర్లు విజ యు, లకి ్మ,సు నీత, జ్యోతి, రజి త,క రుణ, వి జయ ు,పద ్మ ,ఆ బ ొదబ ాను,తిరువ ులు,రా జేశ్వ రి ,నా ల క్ష్మి ్మ,క న కల క్ష్మి ్మతో పాటు వైద్య సి బ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షునికి సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవా



ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డిని మాల మహానాడు సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు.నూతనంగా ఎన్నికైన భాస్కర్ రెడ్డిని షాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య,ఇల్లంతకుంట మాల మహానాడు అధ్యక్షులు ఎలుక రామస్వామి, మామిడి సంజీవ్ , మామిడి రాజు,ఎలుక స్వామి, సోల్లు ప్రశాంత్, న్యాత అశోక్,మామిడి కమలాకర్, ధామెర నర్సయ్య,సుధాకర్, మామిడి అంజయ్య,సోల్లు కిష్టస్వామి,సొల్లు శ్రీకాంత్,సొ ల్లు కరుణాకర్ ఎలుక బాబు, ఎలుక కనుకయ్య, ఎలుక స్వామి, శేఖర్,దండి రాజేషం, ఆంజనేయులు, కోడిపెల్లి మల్లేషం,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీర్నపల్లి మండల తెలంగాణ ఉద్యమ ఫోరం కళాకారులు

వీర్నపల్లి ప్రభాత వార్త:



హైదరాబాదులోని జి హెచ్ ఎం సి ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ముఖ్య సమావేశానికి వీర్నపల్లి మండల ఉద్యమ ఫోరం కళాకారులు బయలుదేరి వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఫోరం కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు, పింఛన్ సదుపాయం, 250 గజాల ఇంటి స్థలం మొదలగు డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సాంస్కృతిక శాఖ అధ్యక్షులు నేరెళ్ల ముత్యం, వీర్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దర్శనాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి, వీటూరి సతీష్, సీనియర్ కళాకారులు మాడుగుల మల్లేశం, భూత ఎల్లయ్య, రాజ మల్లయ్య, చిదుర నాగరాజు, పోతారం రాములు, జక్కుల నరేష్, ఘనగోని సతీష్ గౌడ్, దేశరాజు మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ సాంకేతికతతో విద్యారంగ అభివృద్ధి -రాష్ట్ర కౌన్సిల్ ఆఫ్ ఇయర్ ఎడ్యుకేషన్ డైర్మన్ వి.బాలక్రిష్ణరెడ్డి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో భాగంగా కుత్రిమ మేధస్సు ఎఐ అనువర్తనాలకు అనుసంధానం చేసి మారుమూల గ్రామాలలోని కళాశాలలను పట్టణ కళాశాలలకు ధీటుగా అభివృద్ధి చేయవచ్చునని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఇయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలక్రిష్ణరెడ్డి అన్నారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనరేటివ్ ఏఐపై నిర్వహించిన ఒక్కరోజు జాతీయ సదస్సులో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెప్‌కు అనుగుణంగా ఐసీటి లో ఏఐ టెక్నాలజీనీ ఉపయోగించుకొని విద్యారంగాన్ని అభివృద్ధి చేయవచ్చునన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా 21వ సెంచరీ నైపుణ్యాలు ఉపయోగించుకుని విద్యార్థులు అభివృద్ధి పొందాలని సూచించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఏఐ ద్వారా భవిష్యత్తుకు తగిన విద్యార్థులను తయ్యారు చేయవచ్చునని పేర్కొన్నారు. తద్వారా విద్యార్థుల పరిశోధన నైతిక విలువలతో పాటు విజ్ఞానం పెంపొందించుకోవచ్చునన్నారు. ప్రొఫెసర్ రామకృష్ణ ఎలమంచలి ప్రాజెక్టు హ్యాండ్లింగ్, ఐడియా జనరేషన్, రీసెర్చ్ మెథడాలజీ గుర్చి వివరించారు. స్వాతి మాతుర్ లాంగ్వేజీ ఏఐ టూల్స్, హంట్ మెట్రిక్ సీఈవో అయూబ్ షేక్ పిల్లల అసెస్మెంట్ అటెండెన్స్ ఎక్ససైజ్ వాల్యూయేషన్‌లను ఏఐ టూల్స్ ఉపయోగించి ఏ రకంగా చేయాలో అధ్యాపకులకు వివరించారు. కార్యక్రమంలో సెమినార్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రవణ్‌కుమార్‌లతో పాటు వివిధ కళాశాలలకు చెందిన ప్రొఫెసర్లు, పరిశోధకులు, అధ్యాపక మరియు అధ్యాకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ ఒడిలాంటి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి

*రామన్నపేట, ఏప్రిల్ 21 ప్రభాతవార్త*

అమ్మ ఒడిలాంటి ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చేర్పించాలని మండల విద్యాధికారి గవ్వజ్యోతి, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. శేఖర్లు కోరారు. మండలంలోని వెల్లంకి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఊర్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలందరినీ చేర్పించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య కూరెల్ల గ్రంథ పాలకులు తాటిపాముల స్వామి, శశిధర్ రెడ్డి, కర్రే రాజు, పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి, ఉయ్యాల బిక్షమయ్య, దూదిగామ సువర్ణ, మందుగల వెంకటయ్య, మాధవి లతోపాటు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు



## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల పరిశీలన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



నిరుద్యోగ యువకులకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల పరిశీలన మొదలయ్యాయి. గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు సోమవారం దరఖాస్తులను పరిశీలించారు. మొదటి రోజు మండల పరిధిలోని లక్ష్మీపూర్ 28, మల్లుపల్లి 14, పొన్నాలపల్లి 9, ముస్తాఫనగర్ 69 దరఖాస్తులకు గాను 38, జగదాంబ తాండా 54 దరఖాస్తులకు గాను 52 దరఖాస్తులు పరిశీలించినట్లు ఎంపీడీఓ అనుముల రాజేందర్ తెలిపారు. పరిశీలించిన దరఖాస్తులను సంబంధిత బ్యాంకులను పంపించినట్లు వివరించారు. దరఖాస్తు పరిశీలనలో వివిధ కారణాలతో హాజరు కాని వారికి తదుపరి తేదీలు ప్రకటించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారు తప్పని సరిగా పరిశీలనకు హాజరు కావాలని లేని పక్షంలో వారిని పరిణలోనికి తీసుకోబడదని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలనలో ఎంపీఓ రాజేశ్వర్‌గౌడ్‌లతో పాటు వివిధ గ్రామ పంచాయతీల కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కెటిఆర్ దత్తత గ్రామంలో బిల్లులు చెల్లించాలని డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్దిదారుల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మాజీ మంత్రి కెటిఆర్ దత్తత గ్రామంలో బిల్లులు రాక పలువురు లబ్దిదారులు అవస్థలు పడుతున్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్ల బిల్లులు చెల్లించాలని కోరుతూ గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్దిదారులు సోమవారం పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. మంత్రి కెటిఆర్ దత్తత తీసుకున్న దేశాయిపేట గ్రామంలో 2023లో 20 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజురయినట్లు తెలిపారు. అందులో గ్రామానికి చెందిన కర్రయ్యగారి రాములు, బుద్దుల రేణుక, గంద్ర ప్రమీలతో పాటు మరో నల్గురు లబ్దిదారులు ఇంటి నిర్మాణం చేపట్టారు. వారి ఇళ్లు పూర్తయి రూ. లక్షల రూపాయాల బిల్లు మాత్రమే చెల్లించగా, రావల్సిన మరో నాల్లు లక్షల రూపాయల బిల్లులు నేటి వరకు చెల్లించకపోవడంతో పలు అవస్థలు పడుతున్నామని లబ్దిదారులు ఆవేదన వ్యక్తంచేశారు. నిత్యం కూలి పని చేస్తేకాని పూట గడువని కుటుంబాలకు మంగళసూత్రాలు తాకట్టుపెట్టి అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకున్నట్లు తెలిపారు. అప్పులు చెల్లించక నానా అవస్థలు పడుతున్నామని అప్పుల చెల్లింపులో తమకు ఆత్మహత్యయే శరణ్యమని ఆందోళన వ్యక్తంచేశారు. బిల్లుల చెల్లించాలని పలుమార్లు అధికారుల చుట్టు తిరిగిన ఫలితం లేదన్నారు. పూట గడువడమే కష్టంగా ఉన్న తమ కుటుంబాలకు ఇప్పుడున్న ప్రభుత్వ నాయకులు అధికారులు ప్రస్తుతం నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా తమకు రావల్సిన బిల్లులు చెల్లించాలని కోరారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో లబ్దిదారులతో పాటు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌లు చంద్రకళ, బాపురావు, గ్రామస్థులు వేవదాసు, కిషన్‌రావులు పాల్గొన్నారు.

